విలేఖరులు కావలెను
రాయల్ జర్నలిజం ROYAL JOURNALISM
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 255 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శనివారం 19 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 255 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 19 SATURDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

ప్రపంచ ఆర్థికవ్యవస్థలో భారత్ వృద్ధి రేటు మెరుగ్గా ఉంది

న్యూఢిల్లీ : ఆర్థికవ్యవస్థలో భారత్ పాత్ర గురించి ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగాకీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో భారత్ వృద్ధి రేటు మెరుగ్గా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈవిషయంలో ఏ సందేహం లేదన్నారు. భారత్ వృద్ధి రేటు పెరుగుదలలో మెజార్టీ పాత్ర దేశీయ మార్కెట్లదేనని.. ఆరోగ్యకరమైన వాతావరణానికి ఇది సూచిక అని తెలిపారు. త్వరలో నిర్వహించనున్న ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయ వార్షిక సమావేశానికి సంబంధించిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే దేశ ప్రజల జీవన నాణ్యత, పరిశుభ్రమైన గాలి, నీటి లభ్యత గురించి భారత్ చర్యలు చేపట్టాలని అజయ్ బంగా సూచించారు. భవిష్యత్తులో ఈ అంశాలపై భారత్ మరిన్ని ప్రాజెక్టులు రూపొందించాలని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్థికవృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని భారత్ మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. దేశాల సుస్థిర అభివృద్ధికి ప్రపంచబ్యాంకు మద్దతిస్తుందన్నారు.

ఎన్నికల వేళ.. రాహుల్ నయా స్ట్రాటజీ

న్యూఢిల్లీ : దేశంలో మరో రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. మహారాష్ట్ర, జార్ఖండ్‌లల్లో ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. ఫలితంగా ఈ రెండు చోట్లా రాజకీయ వేడి రాజుకుంది. ఎన్నికల్లో గెలుపోటములపై వ్యూహ, ప్రతివ్యూహాలను రచించుకుంటోన్నాయి అన్ని పార్టీలు. మొత్తం 81 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి జార్ఖండ్‌లో. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ 44. ప్రస్తుతం ఇక్కడ ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా అధికారంలో ఉంది. జార్ఖండ్ ముక్తి మోర్చా-కాంగ్రెస్- వామపక్షాల ప్రభుత్వానికి ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ నాయకత్వాన్ని వహిస్తోన్నారు. నవంబర్ 13, 20 తేదీల్లో రెండు విడతలుగా జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ సారథ్యంలోని ఎన్డీఏ, ఇండియా కూటమి. అధికారాన్ని నిలబెట్టుకోవడానికి జేఎంఎం-కాంగ్రెస్- వామపక్షాలు, ఈ సారి అధికారంలోకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తీరాలని ఎన్డీఏ ప్రయత్నాలు సాగిస్తోన్నాయి. ఈ క్రమంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జార్ఖండ్‌లో పర్యటించనున్నారు. శనివారం రాంచీలో బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్ పేరుతో కాంగ్రెస్ ఈ సభను నిర్వహించనుంది. రాహుల్ గాంధీ సహా జార్ఖండ్‌కు చెందిన పలువురు నాయకులు ఇందులో పాల్గొననున్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆగస్టులో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది కాంగ్రెస్. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దీన్ని నిర్వహించతల పెట్టింది. సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్ పేరుతో దేశవ్యాప్తంగా సభలను నిర్వహిస్తూ వస్తోంది. తొలుత ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో ఈ సభను నిర్వహించింది. అనంతరం ప్రయాగ్ రాజ్, కొల్హాపూర్‌లల్లో ఈ సభలు జరిగాయి. ఇప్పుడు తాజాగా రాంచీలో ఈ సభ ఏర్పాటైంది. 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తరచూ రాజ్యాంగ ఉల్లంఘన లు చోటు చేసుకుంటోన్నాయంటూ ఆందోళన వ్యక్తం చేస్తూ వస్తోంది కాంగ్రెస్. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందంటూ చెబుతోంది.

ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటాం: మంత్రి లోకేశ్

విశాఖపట్నం: ప్రజాకోర్టులో ఎన్డీయే ప్రభుత్వం గెలిచిందని, పరువు నష్టం కేసులో కూడా గెలుస్తామనే నమ్మకం ఉందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. శుక్రవారం విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు ఎలాంటి విషపు రాతలు రాశారో.. ఇప్పుడూ అలాగే బ్లూ మీడియా విషపు రాతలు రాస్తోందని మండిపడ్డారు. తనపై చేసిన ఒక్క ఆరోపణను కూడా వైకాపా నిరూపించలేకపోయిందన్నారు. "ప్రజలు మా కుటుంబాన్ని దీవించి ఆరుసార్లు అవకాశమిచ్చారు. ప్రజలు ఇచ్చిన అవకాశాలను వారికి సేవ చేసేందుకే వినియోగించాం. బ్లూ మీడియాలో ఎలాంటి మార్పు రాలేదు.. ఇంకా తప్పుడు వార్తలు వేస్తున్నారు. ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం" అని లోకేశ్ స్పష్టం చేశారు. పరువుకు భంగం కలిగించేలా అసత్య కథనాలు ప్రచురించారని సాక్షి మీడియాపై నారాలోకేశ్ రూ.75 కోట్లకు పరువు నష్టం దావా వేశారు. ఈ కేసు విచారణ నిమిత్తం శుక్రవారం ఆయన విశాఖ కోర్టుకు హాజరయ్యారు. లోకేశ్ వేసిన పరువు నష్టం కేసులో తదుపరి విచారణ నవంబరు 15కు వాయిదా పడింది.

ప్రజలు మనల్ని విశ్వసించారు.. అందరిపై బాధ్యత ఉంది: సీఎం చంద్రబాబు

అమరావతి: గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైకాపా సర్వనాశనం చేసిందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు విమర్శించారు. ఆ పార్టీ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. తనను జైల్లో పెడితే పవన్‌కల్యాణ్ వచ్చి పరామర్శించి.. తెదేపాతో కలిసి పోటీ చేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారని గుర్తుచేశారు. మోదీ నుంచి అందరూ నేర్చుకోవాలని.. పట్టుదల, కృషి వల్లే ఆయన మూడోసారి ప్రధాని అయ్యారని కొనియాడారు. వైకాపా చేయని తప్పులు లేవని.. అందుకే ప్రజలు చిత్తుగా ఓడించారని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కూటమికి 93 శాతం స్ట్రయిక్‌రేట్ ఇచ్చారన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.

అండగా ఉన్న వర్గాలకు ప్రాధాన్యం కల్పించాం

"దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పార్టీ తెదేపా. భవిష్యత్తులో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేది సమీక్షించాలి. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్నాం. రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మిత్రపక్షాలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి. ఎన్నికల సీట్ల కేటాయింపులో తెదేపాకు అండగా ఉన్నవర్గాలకు ప్రాధాన్యం కల్పించాం. ఇంతవరకు ప్రాతినిధ్యం దక్కని వారికి అవకాశం కల్పించాం. 'ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాం.

రాజకీయ పార్టీ.. కుటుంబం లాంటిదే

గెలిచాం మన పని అయిపోయిందని అనుకుంటే చాలా సమస్యలు వస్తాయి. ఎన్నికల సమయంలో ఉన్న పరిస్థితుల వల్ల పార్టీని నమ్ముకున్న కొంతమందికి సీట్లు ఇవ్వలేకపోయాం. న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చాం. ప్రజలు మనల్ని విశ్వసించారు.. దాని ప్రకారం ముందుకెళ్లాలి. ఇప్పుడు అందరిపై బాధ్యత ఉంది. కొత్త ఎమ్మెల్యేలు 65 మంది ఉన్నారు. 18 మంది కొత్త మంత్రులు ఉన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీల్లో దాదాపు 80 మంది వరకు కొత్తవారే. కుటుంబంలోనే భేదాభిప్రాయాలు ఉంటాయి. ఫ్యామిలీని ఐక్యంగా ఉంచేందుకు ఇంటిపెద్ద ఆలోచిస్తుంటారు. రాజకీయ పార్టీ కూడా అంతే. నాపై ఆ బాధ్యత ఉంది. అధికారంలోకి రాగానే 7 అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రాష్ట్రంలో ఏ అరాచకం చూసినా దాని వెనుక గంజాయి బ్యాచ్ ఉంటుంది. కేంద్రంలో అనుకూల ప్రభుత్వం వచ్చింది కనుక నిలదొక్కుకుంటున్నాం. 16,437 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చాం. వచ్చే ఫిర్యాదుల్లో 70 శాతం భూ ఆక్రమణలపైనే ఉన్నాయి. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి రాకూడదు. ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ ముఖ్యం. వరదలు వస్తే ఎలా పనిచేశామో చూశాం. యుద్ధప్రాతిపదికన పనులు చేశాం.. అందరినీ ఆదుకున్నాం.

ప్రధాని మోదీ నుంచి నేర్చుకోవాలి

చండీగఢ్‌లో హరియాణా సీఎం ప్రమాణస్వీకారం తర్వాత ఎన్డీయే సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ 5 గంటల పాటు అక్కడ కూర్చున్నారు. మోదీ అంతసేపు ఉండాల్సిన అవసరం లేదు. కానీ వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారు. మోదీ నుంచి నేర్చుకోవాలి. ఆయన పట్టుదల, కృషి వల్లే మూడోసారి ప్రధాని అయ్యారు. ఆరు సార్లు గుజరాత్‌లో భాజపా గెలిచింది. మూడోసారి హరియాణాలో విజయం సాధించారు. సమష్టిగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందారు. ఏం చేసినా ప్రజలను దృష్టిలో ఉంచుకుని చేశారు. దేశంలో ఎవరికీ దక్కని విజయం మోదీకి దక్కిందంటే దాని వెనుక కఠోరమైన శ్రమ, క్రమశిక్షణ ఉన్నాయి. ఎక్కడా తప్పు చేయకుండా పార్టీని ఆయన కాపాడుకుంటూ వస్తున్నారు"అని చంద్రబాబు కొనియాడారు.

సిద్ధరామయ్యపై ఆరోపణల వేళ.. ముడా కార్యాలయంలో ఈడీ సోదాలు

బెంగళూరు: కర్ణాటకలో (మైసూరు నగరాభివృద్ధి సంస్థ (ముడా) కుంభకోణం కలకలం సృష్టిస్తోంది. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై విచారణ కొనసాగుతున్న తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముడా కార్యాలయంలో సోదాలు నిర్వహించింది. కమిషనర్ రఘునందన్, ఇతర అధికారులతో ఈడీ అధికారులు మాట్లాడారు. ఈ అవినీతి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సిబ్బందిని విచారించనున్నారు. అలాగే పలు దస్త్రాలను స్వాధీనం చేసుకొనే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు మీడియాకు వెల్లడించాయి. ఇదిలాఉంటే.. రెండురోజుల క్రితం ముడా అథారిటీ ఛైర్మన్ కె.మరిగౌడ రాజీనామా చేశారు. మరిగౌడ సీఎం సిద్ధరామయ్యకు

అత్యంత సన్నిహితుడని పేరుంది. అయితే.. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. గత నెలలో ఆయన కారులో బెంగళూరుకు వెళ్తున్న సమయంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈక్రమంలో అనారోగ్యం కారణంగానే ఆయన రాజీనామా చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ముడా స్కామ్ వ్యవహారంలో సిద్ధరామయ్యతో పాటు మరిగౌడ ప్రమేయం కూడా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. కాగా.. ముడా స్కామ్ వ్యవహారం సీఎం సిద్ధరామయ్యను ముప్పతిప్పలు పెడుతోంది. ఆయనపై పలు కేసులు నమోదయ్యాయి. ఈక్రమంలోనే ఆయన సతీమణి తమ భూములను తిరిగి ముడా సంస్థకు ఇచ్చేశారు. ఈ వ్యవహారంలో తనను విచారించేందుకు గవర్నర్ అనుమతి మంజూరు చేయడాన్ని సీఎం హైకోర్టులో సవాల్ చేసినా ఆయనకు ఎదురుదెబ్బ తగిలింది. న్యాయస్థానం ఆయన పిటిషన్‌ను కొట్టివేసింది. ఒకవైపు సిద్ధరామయ్యపై విచారణ కొనసాగుతుండగా.. తాజాగా ముడా చీఫ్ రాజీనామా కన్నడనాట తీవ్ర చర్చకు దారితీసింది.

పోస్టాఫీస్‌లో రూ.21 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

బెంగళూరు: బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు పెద్ద మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని ఫారిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద చేపట్టిన తనిఖీల్లో రూ.21కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బెంగళూరులోని ఫారిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద నార్కోటిక్స్ కంట్రోల్ యూనిట్ కస్టమ్స్ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలో దాదాపు 606 డ్రగ్స్ పార్శిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వీటిని అమెరికా, బెల్జియం, యూకె, థాయ్‌లాండ్, నెదర్లాండ్స్ వంటి దేశాల నుంచి అక్రమంగా రవాణా చేస్తున్నట్లుగా గుర్తించామన్నారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌లో హైడ్రో గంజాయి, ఎల్ఎస్‌డీ, ఎండీఎంఏ క్రిస్టల్స్ తదితర మత్తు పదార్థాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. వీటిని బెంగళూరులో అధిక ధరలకు విక్రయించేందుకు నిందితులు ఇండియన్ పోస్టల్ సర్వీస్ ద్వారా దిగుమతి చేసుకున్నట్లు దర్యాప్తులో తేలిందని క్రైమ్ బ్రాంచ్ పోలీసులు వెల్లడించారు. తదుపరి విచారణ కొనసాగుతుందన్నారు.

యువతులను బంధించినట్లు ఆరోపణలు.. సుప్రీంలో ఈశా ఫౌండేషన్‌కు భారీ ఊరట

దిల్లీ: మహిళలు సన్యాసం తీసుకునేలా ప్రేరేపిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటోన్న ఈశా ఫౌండేషన్ కు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ ఫౌండేషన్‌పై నమోదైన కేసు విచారణను సర్వోన్నత న్యాయస్థానం గురువారం మూసేసింది. ఈ వ్యవహారంపై ఇద్దరు యువతుల తండ్రి దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను కొట్టేసింది. తమిళనాడులోని కోయంబత్తూరులో ఆధ్యాత్మిక గురువు జగ్గీ వాసుదేవ్ నిర్వహిస్తున్న ఈశా యోగా కేంద్రం లో ఉంటున్న తన ఇద్దరు కుమార్తెలను అప్పగించాలని కోయంబత్తూరు వ్యవసాయ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ కామరాజ్ మద్రాసు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో.. తన ఇద్దరు కుమార్తెలు గీత, లత ఈశా యోగా కేంద్రంలో యోగా నేర్చుకునేందుకు వెళ్లి అక్కడే ఉండిపోయారన్నారు. తమ కుమార్తెలను గదిలో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు తమకు తెలిసిందన్నారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు.. ఈశా యోగా కేంద్రంపై ఇప్పటి వరకు ఎన్ని క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి వివరాలు దాఖలు చేయాలని పోలీసులకు ఉత్తర్వులిచ్చింది. ఆశ్రమంలో ఉన్న అందరినీ విచారించాలని ఆదేశించింది. దీంతో ఈశా ఫౌండేషన్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది. అనంతరం హెబియస్ కార్పస్ పిటిషన్‌ను హైకోర్టు నుంచి సుప్రీం ధర్మాసనం ముందుకు బదిలీ చేసుకుంది. అలాగే ఆ స్టేటస్ రిపోర్టు వివరాలను తమకు సమర్పించాలని తమిళనాడు పోలీసులను ఆదేశించింది. సుప్రీం ఆదేశాల మేరకు పోలీసులు నివేదిక సమర్పించారు. ఆ ఇద్దరు యువతులను విచారించగా..

ఇష్టపూర్వకంగానే ఆశ్రమంలో ఉన్నట్లు వారు చెప్పారని పోలీసులు అందులో వెల్లడించారు. ఈ నివేదికను పరిశీలించిన అత్యున్నత న్యాయస్థానం.. "వారిద్దరు మేజర్లు. వారి ఆచూకీ ఎక్కడుందో తెలిసింది. స్వచ్ఛందంగానే ఆశ్రమంలో ఉన్నట్లు చెప్పారు. అందువల్ల హెబియస్ కార్పస్ పిటిషన్‌ను కొట్టేస్తున్నాం. ఇక, ఈ కేసులో హైకోర్టు నుంచి తదుపరి ఆదేశాలు అవసరం లేదు" అని సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. విచారణ సందర్భంగా ఇద్దరు యువతుల్లో ఒకరు సుప్రీంకోర్టు ఎదుట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు.

ఇసుక ఫ్రీ అంటే ఇదేనా చంద్రబాబు, మాట మీద ఉంటారా: జగన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక అందుబాటులోకి తీసుకొస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ఎన్నికలకు ముందే ప్రజలకు హామీ ఇచ్చారు. అనుకున్నట్లే ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో అతి తక్కువ ధరకే ఇసుక తీసుకు వెళ్లడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవకాశం కల్పించింది. టన్ను ఇసుక అతి తక్కువ ధర మాత్రమే వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇసుక సొంతంగా తవ్వుకుని వెళితే వాళ్ళ దగ్గర ఎలాంటి రుసుము వసూలు చేయకూడదని ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైసీపీ అధినేత వైయస్ జగన్ చేస్తున్న ఆరోపణలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. శుక్రవారం తాడేపల్లి ప్యాలెస్ లోని నివాసంలో వైసీపీ అధినేత జగన్ మీడియాతో మాట్లాడారు. ఉచిత ఇసుక అని చెప్పి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆ ఇసుక ధరలు పెంచేసిందని మాజీ సీఎం జగన్ ఆరోపించారు. ఉచితంగా ఇసుక ఇస్తామని చెప్పడం ఎందుకు, ఆ ఇసుకను ఎక్కువ ధరకు విక్రయించడం ఎందుకు అని మాజీ సీఎం జగన్ ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇసుక తీసే కాంట్రాక్టర్లు అందరూ తెలుగుదేశం పార్టీకి చెందిన వారే అని, పక్కా ప్లాన్ ప్రకారం ఇది జరిగిందని జగన్ ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అనుకున్నదాని ప్రకారమే ఇసుక కాంట్రాక్టులు దక్కించుకున్నారని జగన్ ఆరోపించారు. అందరూ దసరా పండగ బిజీలో ఉంటే చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ఇసుక కాంట్రాక్టులు తెలుగుదేశం పార్టీ నాయకులకు అప్పగించిందని జగన్ ఆరోపించారు. మా ప్రభుత్వంలో ఇసుక దోపిడీకి అవకాశం లేకుండా పారదర్శకంగా ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని జగన్ అన్నారు. అయితే జగన్ చేసిన ఆరోపణలపై తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సెటైర్లు వేస్తున్నారు. దేశంలోని ఇసుక బకాసురుడు ఎవరంటే జగన్ పేరే చెబుతారని, అలాంటి జగన్ ఇసుక ధరల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని మండిపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇసుకను ఎక్కువ ధరకు విక్రయించిన చరిత్ర వైసీపీ నాయకులకే ఉందని, జగన్ ప్రభుత్వంలో ఇసుకను వైసీపీ నాయకులు ఎంత ధరకు విక్రయించారో అని ప్రజలకు బాగా తెలుసని, ఇప్పుడు ఆ పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తుంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని టీడీపీ నాయకులు అంటున్నారు.

ఎడిటోరియల్

మరో మహా యుద్ధం!

మరో ఎన్నికల సమరానికి తెర లేచింది. మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మంగళవారం ప్రకటించింది. ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తర్వాత దేశంలో అత్యధికంగా 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 13న, మొత్తం 81 స్థానాలున్న జార?ండ్‌కు నవంబర్ 13, 20లలో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. ఈ ఏడాది ప్రథమార్ధంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టినా, సొంతకాళ్ళపై సర్కారు నడపలేని పరిస్థితి. కాంగ్రెస్ సారథ్యంలోని ప్రతిపక్ష 'ఇండియా' కూటమికి ఇది కొంత ఊపు తెచ్చినా, తాజా హర్యానా ఎన్నికల్లో అనూహ్యంగా బీజేపీ ముచ్చటగా మూడోసారి గద్దెనెక్కడంతో బ్రేకులు పడ్డాయి. ఇక, ఇప్పుడీ మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలతో ఎన్నికల గోదాలో ఈ ఏడాది ఆఖరి పంచ్ ఏ పార్టీది అవుతుందన్నది తేలనుంది. దేశానికి వాణిజ్య కూడలి లాంటి కీలకమైన మహారాష్ట్రలో బీజేపీ సారథ్య మహాయుతి కూటమికీ, శివసేన (ఉద్ధవ్ బాల్‌ఠాక్రే) – జాతీయవాద కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ – శరద్‌పవార్) – కాంగ్రెస్‌ల మహా వికాస్ ఆఘాడీ (ఎంవీఏ) కూటమికీ మధ్య పోరు రసవత్తరమే. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 48 స్థానాలకు 41 గెలిచిన బీజేపీ – సేన కూటమి, 2024లో 17కే పరిమితమైంది. ఇంత దెబ్బ తగిలినా, కొన్ని నెలలుగా సంక్షేమ పథకాలు, హైవేలపై టోల్ ఫీ రద్దు లాంటి చర్యలతో మహాయుతి, సీఎం ఏక్‌నాథ్ శిండే రాష్ట్రంలో మళ్ళీ అధికారం నిలుపుకోవాలని చూస్తున్నారు. అయితే, రెండేళ్ళలో రెండు పార్టీలను చీల్చి అనైతిక కూటమితో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు చేశారనే ప్రజా భావన, అధికారపక్ష వ్యతిరేకత, నిరుద్యోగం, ప్రాంతాల మధ్య అభివృద్ధిలో అంతరాలు ప్రతిపక్షానికే అనుకూలిస్తాయని ఓ అంచనా. ఇక, స్థానిక పార్టీలైన శివసేన, ఎన్సీపీలు రెండుగా చీలాక ఎవరి సత్తా ఏమిటో నిరూపించుకొనేందుకు ఈ అసెంబ్లీ పోరు సిసలైన క్షేత్రస్థాయి పరీక్ష కానుంది. హర్యానాతో బీజేపీ పుంజుకుంటే, ప్రతిపక్ష కూటమిలో ఎక్కువ సీట్లు కోరి పెద్దన్న పాత్ర పోషించాలనుకున్న కాంగ్రెస్ వెనక్కు తగ్గాల్సిన పరిస్థితి. మోదీ, అమిత్‌షాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పర్యటిస్తున్న నేపథ్యంలో... విపక్ష కూటమి విభేదాలు మరిచి, సీట్ల సర్దుబాటులో పట్టువిడుపులు చూపి, తమ వ్యూహానికి పదును పెట్టుకోకుంటే చిక్కులు తప్పవు. జార?ండ్ అసెంబ్లీకి జేఎంఎంతో కలసి కూటమిగా పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. సీట్ల సర్దుబాటుపై ఇంకా తుది నిర్ణయం తీసుకోనప్పటికీ, ఇప్పటి దాకా చేసిన అభివృద్ధి పనులు తమను గెలిపిస్తాయని కూటమి నేతలు భావిస్తున్నారు. రెండు విడతల్లో జరగనున్న జార?ండ్ ఎన్నికలు ఆసక్తికరమైనవి. వాజ్‌పేయి హయాంలో 2000లో రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి జార?ండ్‌లో జేఎంఎం అయిదేళ్ళ పూర్తి కాలం అధికారంలో కొనసాగడం ఇదే తొలిసారి. గతంలో ఆ పార్టీ అనేక పర్యాయాలు అధికారంలోకి వచ్చినా, ప్రతిసారీ మూణ్ణాళ్ళ ముచ్చటే అయింది. లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఊపును రాష్ట్రంలో కొనసాగించాలని 'ఇండియా' కూటమి ఉబలాటపడుతుంటే, హర్యానా ఫలితాల ఉత్సాహంతో ఈ గిరిజన రాష్ట్రంలో సరికొత్త సామాజిక సమీకరణాల ఆసరాగా అధికారంలోకి రావాలని బీజేపీ కూటమి భావిస్తోంది. ఖనిజ సంపద పుష్కలంగా ఉండే ఈ దక్షిణ బిహార్ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా చేయాలంటూ ఒకప్పుడు హేమంత్ తండ్రి, జేఎంఎం అధినేత శిబూ సోరెన్ ఉద్యమం చేసి, విజయం సాధించారు. ఆనాటి నుంచి గిరిజన ఓటర్లు ఆ పార్టీకి రాజకీయ అండ. హేమంత్, ఆయన కూటమి ఆ గిరిజన ఓటుబ్యాంకును నమ్ముకున్నారు. దానికి తోడు అక్రమ ఆస్తుల కేసులో హేమంత్ అరెస్ట్ వ్యవహారాన్ని చూపి, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనుల ఆత్మగౌరవ అంశాన్ని లేవనెత్తాలని జేఎంఎం ప్రయత్నం. సంథాల్ పరగణా లాంటి మారుమూల ప్రాంతాల్లో ఆ పార్టీ సంస్థాగతంగా బలంగా ఉంటే, పట్టణ ప్రాంతాల్లో బీజేపీతో ఢీ అంటే ఢీ అనడానికి కాంగ్రెస్ సత్తా ఉపకరిస్తుందని ఆలోచన. ఇక, రాష్ట్రానికి తొలి సీఎం అయిన గిరిజనుడు బాబూలాల్ మరాండీ ప్రతిపక్ష నేతగా తమ వెంట ఉండడం బీజేపీకి కలిసొచ్చే అంశం. 2015 – 2020 మధ్య గిరిజనేతర నాయకత్వంతో ప్రయోగాలు చేసి దెబ్బతిన్న కాషాయపార్టీ పాఠాలు నేర్చుకుంది. ఈసారి స్థానిక వర్గాలతో వ్యూహాత్మక సర్దు బాట్లకు దిగింది. ఆల్ జార?ండ్ స్టూడెంట్స్ యూనియన్‌తో జట్టు కట్టి కుర్మీ ఓట్లపై కన్నేసింది. మాజీ సీఎం చంపాయ్ సోరెన్‌ను పార్టీలోకి తీసుకొని గిరిజన ప్రాంతాల్లోకి చొచ్చుకుపోవాలని చూస్తోంది. వెరసి, జార?ండ్ ఎన్నికలు సైతం ఆసక్తికరంగా మారాయి. పార్టీల వ్యూహాలు అటుంచితే, ఈవీఎంలపై వివాదం, ఈసీ వ్యవహార శైలిపై అనుమానాలకు మాత్రం ఇప్పటికీ స్పష్టమైన సమాధానాలు లేవు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో 4 విడతల పోలింగ్‌కు సవాలక్ష కారణాలు చెప్పిన ఈసీ ఎక్కువ స్థానాలుండే అసెంబ్లీకి మాత్రం ఒకే విడత పోలింగ్ జరపడం విచిత్రమే. అలాగే, జార?ండ్ ఎన్నికల షెడ్యూల్ మంగళవారం ప్రకటించనున్నారని అస్సామ్ సీఎం హేమంత్ బిశ్వశర్మ ముందే ఎలా చెప్పగలిగారన్నదీ ప్రశ్నార్థకమే. ఇలాంటి వాటి వల్లే ఎన్నికల సంఘం స్వతంత్రత, పని తీరుపై ప్రతిపక్షాలు ధ్వజమెత్తుతున్నాయి. పోలింగ్ శాతం నుంచి ఫలితాల ప్రకటనపైనా విమర్శలెదుర్కొంటున్న ఈసీ ఇకనైనా పారదర్శకత పెంచుకోవాలి. తన నిజాయతీని నిరూపించు కోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యంపై నమ్మకం మిగులు తుంది. ఎందుకంటే, ఈ కీలక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు... వచ్చే ఏడాదికి దిక్సూచి కానున్నాయి. వెంటనే వచ్చే ఢిల్లీ, ఆ పైన జరిగే బీహార్ ఎన్నికలకు భూమికను కూడా సిద్ధం చేస్తాయి.

ప్రభుత్వాలు మారినా...ఆగని భూకబ్జాలు

- ప్రభుత్వాలు మారిన ఫలితం శూన్యం
- కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న రెవిన్యూ యంత్రాంగం..?
- రియల్ ఎస్టేట్ బ్రోకర్ల నుంచి ముడుపులు ముట్టినట్టు సమాచారం...?
- ప్రశ్నిస్తున్న వారిపై వేధింపులు ...?
- సెలవు దినాలలో ప్రభుత్వ భూములు మాయం...?
- జగనన్న కాలనీ చుట్టూ... అవినీతే
- రాజకీయ ఒత్తిళ్లె కారణమా...?

రాయల్ జర్నలిజం, (అన్నమయ్య జిల్లా బ్యూరో), అక్టోబర్ 18: అన్నమయ్య జిల్లా, సంబేపల్లి మండలం.....పాలకుల నిర్వాకం... అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ స్థలాలు కనుమరుగవుతున్నాయి. రెవిన్యూ నిఘా వ్యవస్థ మామూళ్ల ముసుగులో నిర్వీర్యం కావడంతో ఆక్రమణదారులు ప్రభుత్వ స్థలాలైన వాగులు, వంకలు, యదేచ్ఛగా ఆక్రమించి సాగులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. రెవిన్యూ యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరిస్తూ తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం పై స్థానిక నివాసితులు మరియు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నమయ్య జిల్లా, సంబేపల్లి మండలం, నారాయణ రెడ్డి పల్లి గ్రామంలో ఎంతో విలువైన ప్రభుత్వభూమిలు అక్రమార్కుల చెరలో చిక్కుకున్నాయి. వివరాలలోకి వెళితే నారాయణ రెడ్డి గారి పల్లి గ్రామం సర్వే నెంబర్ 297" యందు మొత్తం 376ఎకరాల 81 సెంట్లుగా ప్రభుత్వ భూమి కలదు. ఇందులో గత ప్రభుత్వం జగనన్న కాలనీ అవసరాల కోసం 200 ఎకరాలలో పది బ్లాగులుగా విభజించి రాయచోటి నిరుపేదలకు 6,513 ఫ్లాట్లను మరియు స్థానిక గ్రామీణులకు 125 ప్లాట్లను మొత్తం కలిపి 6,638 ప్లాట్లు అప్పటి ప్రభుత్వం కేటాయించింది. అందులో కూడా ప్లాట్లు లేని చోట హౌసింగ్ అధికారు లు పొజిషన్ పట్టాలు లేనివారికి ఆక్రమణదారులకు కట్టబెట్టినట్టు ఆరోపణలు ఉన్నాయి. కబ్జా చేసిన ఇండ్లు పేదలకు బాడుగలకు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నట్టు సమాచారం. గిలిన భూమిని స్థానికంగా సాగు చేసుకుంటున్నటు వంటి రైతులకు నష్టపరిహారం కింద గత ప్రభుత్వం ఎకరాకు 20 సెంట్లు చొప్పున 150 మంది పైచిలుకు స్థానిక రైతు లకు మరియు బినామీలకు పంచిపెట్టిందని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఎల్ పి ఎం 3870లో 4 ఎకరాల 46 సెంట్లు భూమిని ప్రభుత్వ అవసర నిమిత్తం అక్కడ స్కూలు, సబ్ స్టేషన్ మరియు బస్ పార్కింగ్ అవసర నిమిత్తము వాటికి వినియోగించుకోవాలని అనేకసార్లు జగనన్న కాలనీ పట్టాల పంపిణీ మీటింగ్ లో గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సూచించారు. 3870 ఎల్పిఎం నెంబర్ అనుకొని ఎర్రగుంట్ల మిట్టమీద నుంచి జగనన్న కాలనీలోకి నేరుగా ఫోర్ లైన్ రోడ్డు వేయాలని భావించారు. నాయకుల దృష్టిలో సదరు భూమికి మంచి గిరాకీ ఉండడంతో నాయకులకు కన్ను పడింది. గత ప్రభుత్వంలో కొంతమంది వైసిపి నాయకులు సదరు భూమిని ఆక్రమించాలని చూసిన మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎవరికి పట్టాలు ఇవ్వద్దని స్థానిక సంబేపల్లి ఎమ్మార్వో గారికి సూచించడం జరిగింది. సదరు భూమిని స్థానికంగా.... ఒక లీడర్ గా చలామణి అవుతున్న ఒక వ్యక్తి కబ్జా చేసి మామిడి మొక్కలు ఉన్నట్లు సమాచారం. 3870 ఎల్ పి ఎం అనుకొని 1972 ఎల్పీఎమ్ లో 65 సెంట్లు ప్రభుత్వ భూమిని జగనన్న కాలనీ నివాసులకు అవసర నిమిత్తం స్మశాన వాటికకు కేటాయించడం జరిగింది. గతంలో యంత్రాలతో చదును చేస్తున్న సమయంలో ...గతంలో ఇలాంటి ఘటనలు ఎప్పుడు జరిగిన సదరు భూమిని సంబేపల్లి ఎమ్మార్వో మహేశ్వరి బాయ్ సందర్శించి మందలించి తన సిబ్బందితో కబ్జాలో భాగంగా నాటుకున్న మామిడి మొక్కలను తొలగించడం జరిగింది. కాలనీ చుట్టుపక్కల పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న అనుమతి లేనివెంచర్లను తొలగించడం జరిగింది. ప్రస్తుత యంత్రాంగం రియల్ ఎస్టేట్ మరియు కబ్జాదారులకు సానుకూలంగా స్పందిస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. స్థానిక రెవిన్యూ వారు సెలవు దినాలలో పని చేసుకోవాలని సూచించినట్టు సమాచారం. ప్రస్తుతం బ్లాక్ నెంబర్ 10 ప్రక్కన అసైన్మెంట్లో పట్టాలు పొందిన వారికి ఇంతవరకు భూమి చూపించకపోవడం ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇచ్చిన పట్టాలలో అగ్రకులాస్తులు కొంతమంది మామిడి,కొబ్బరి మొక్కలు నాటుకొని సదరు భూమిని స్వాధీనపరచుకున్నట్టు సమాచారం. లబ్ధిదారులు గత మూడు సంవత్సరాల నుంచి రెవెన్యూ యంత్రాంగం చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రం కావడంతో నాయకులకి ఈ స్థలాలపై కన్ను పడింది. ప్రస్తుతం ఎమ్మార్వో గారు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం అంతర్యం ఏమిటని స్థానికులు చర్చించుకుంటున్నారు. అక్కడ ప్రభుత్వ భూమి ఆయనచో రెవిన్యూ వారు హెచ్చరిక బోర్డు నాటకపోవడం గమనార్హం. మరోవైపు పేదలకు ఇచ్చిన పట్టాలలో ఆక్రమణదారులు దౌర్జన్యంగా మొక్కలు నాటుకుంటున్నా రాజకీయ ఒత్తిడితో సంబేపల్లి ఎమ్మార్వో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అక్కడ జరుగుతున్నటువంటి కబ్జా వ్యవహారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నా స్థానిక విఆర్ఓ గారు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఇంత జరుగుతున్నా పాలకులు కానీ ప్రభుత్వ అధికారులు కానీ స్పందించకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వారానికి ఒకసారి కలెక్టర్ మరియు స్థానిక సంబేపల్లి ఎమ్మార్వో సందర్శించి ఎప్పటికప్పుడు జరుగుతున్నటువంటి స్థితిగతులను పై అధికారులకు నివేదిక అందించేవారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై అనేకసార్లు పత్రికల్లో కథనాలు వస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై అంతర్యం ఏమిటని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఒకరి స్వలాభం కోసం కాకుండా అక్కడ ఉన్నటువంటి జగనన్న కాలనీ వాసుల బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని తిరుమల రాయుడు గుట్ట కాలనీ కోసం కేటాయించిన స్మశాన వాటికను కొలతలు వేయించి స్థానికులు అప్పజెప్పాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

దమ్ము ధైర్యం ఉంటే గెలిచి సమావేశానికి రండి

కురబలకోట మండల తెలుగు తమ్ముళ్లు సవాల్

రాయల్ జర్నలిజం (అన్నమయ్య జిల్లా బ్యూరో)అక్టోబర్ 18: దమ్ము ధైర్యం ఉంటే మీ పదవులకు రాజీనామా చేసి ఎన్నికల్లో నిలబడి గెలిచి మండల సర్వసభ్య సమావేశానికి రావాలని మండల తెలుగుదేశం తమ్ముళ్లు సవాల్ విసిరారు. లేదంటే ఇక్కడికిరావడానికి అర్హత లేదని తేల్చిచెప్పారు. శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఉండగా భారీగా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మండల పరిషత్ కార్యాలయంకు చేరుకొన్నారు. అప్పటికే భారీగా ముదివేడు పోలీసులు ఇతర మండల పోలీసులు మండల కార్యాలయంకు చేరుకొన్నారు. వైస్సార్ పార్టీ కురబలకోట సుజాత,తుంగావారిపల్లి ఎంపీటీసీ భూదేవి ఎంపీడీఓ కార్యాలయంకు చేరుకొన్నారు. మట్లివారిపల్లి ఎంపీటీసీ ,వైస్ ఎంపీపీ వెంకటరమణ రెడ్డి ఎంపీడీఓ కార్యాలయం గేటు దగ్గరకు రాగానే తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు అతన్ని లోనికి పోనీయకుండా

అడ్డుకున్నారు. ముందు వైసీపీ ఎంపీటీసీ లు అందరూ రాజీనామా చేసి ఆతరువాత సమావేశానికి రండి అని అతన్ని తెలుగు తమ్ముళు నిలదీశారు. అక్కడ ఉన్న కొందరు నాయకులు అతన్ని ధురంగా పంపిచేశారు. అనంతరం వైసీపీ కార్యకర్తలును, నాయకులు ను కానీ,రానీయకుండా తెలుగు తమ్ముళ్లు ఎంపీడీఓ కార్యాలయం గేటు ముందర నిలుచుకొని గో బ్యాక్ వైసీపీ నాయకులు అని నినాధాలుంచేశారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ మళ్ళీ కార్జున నాయుడు,వై జి రమణ,జాంగా ఎల్లారెడ్డి,జాంగా రాఘవ రెడ్డి,తుమ్మచెట్ల పల్లి సురేంద్ర, భూమి రెడ్డి,తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి, కనసాని వారిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున, పాల్గొన్నారు. అలాగే రూరల్ సి ఐ రమేష్ ,ముదివేడు ఎస్ ఐ దిలీప్ కుమార్ భారీ బందోబస్తు నిర్వహించారు.

బస్సు ద్విచక్ర వాహనం డి: ఇద్దరు మృతి

రాయల్ జర్నలిజం (అన్నమయ్య జిల్లా బ్యూరో) అక్టోబర్ 18: మండలంలోని దాధం వారిపల్లి సమీపంలో బస్సు ద్విచక్ర వాహనం డి కొని ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ముదివేడు ఏస్ ఐ దిలీప్ కుమార్ కథనం మేరకు తంబల్లపల్లి మండలం గుండ్లబురుజు పంచాయతీ చెట్లవారి పల్లికి చెందిన యస్వంత్ రెడ్డి(25)అదే పంచాయతీ కిచెందిన మలిగివారిపల్లి అజయ్ రెడ్డి,మదనపల్లి శ్రీనివాస డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్నారు. కాలేజి ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై స్వగ్రామంకు వెళ్తుండగా కురబలకోట మండలం దాదంవారిపల్లి సమీపంలో బస్సును డి కొనడం తో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

నెంబర్ ప్లేట్స్ లేని వాహనాల పై స్పెషల్ డ్రైవ్

- నెంబర్ ప్లేట్,రికార్డులు తప్పని సరిగా కలిగి ఉండాలి...
- ట్రాఫిక్ సి ఐ విశ్వనాధ రెడ్డి

రాయల్ జర్నలిజం (అన్నమయ్య జిల్లా బ్యూరో) అక్టోబర్ 18: ఎస్పి విద్యాసాగర్ నాయుడు,డిఎస్పి కృష్ణ మోహన్ ఆదేశాలు మేరకు నెంబర్ ప్లేట్స్ లేని వాహనాల పై స్పెషల్ డ్రైవ్ నెంబర్ ప్లేట్ లు ఉన్న వాహనాలు ప్రమాదాలు,దొంగతనాలు జరిగినప్పుడు సి సి పుటేజి ల ఆదారంగా గుర్తించేందుకు అవకాశం ఉంటుందిని ప్రతి వాహనదారుడు నెంబర్ ప్లేట్ అమర్చుకోవాలని వాహనదారులకు హెచ్చరించారు ట్రాఫిక్ సిఐ విశ్వనాధ రెడ్డి. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ఎస్పి విద్యాసాగర్ నాయుడు,డిఎస్పి కృష్ణ మోహన్ ఆదేశాలు మేరకుహొ ట్రాఫిక్ పొలిసు సిబ్బందితో కలిసి నెంబర్ ప్లేట్స్ లేని వాహనాల పై స్పెషల్హొ డ్రైవ్ నిర్వహించారు ట్రాఫిక్ సిఐ విశ్వనాధ రెడ్డి. నెంబర్ ప్లేట్ లేకున్నా, దెబ్బ తిన్న వాహనాలను గుర్తించి నెంబర్ ప్లేట్స్ ను ఏర్పాటుహొ వాహనాలకుహొ నెంబర్ ప్లేట్ ఏర్పాటుహొ చేయించి,భవిష్యత్తులో కుడా ఇటువంటి పొరపాట్లు లేకుండా చేసుకోవాలనిహొ వాహనదారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు పై ప్రయాణించే ప్రతి వాహన దారుడు రవాణా శాఖహొ నియమాలతో పాటు ట్రాఫిక్ నిబందలను తప్పకుండా పాటించాలన్నారు. వాహనాల రికార్డులు,వాహనాలను గుర్తించే నెంబర్ ప్లేట్ ఉన్నప్పుడే ప్రమాదాల బారిన పడిన ,దొంగతనాలు జరిగిన ఆయా వాహనాలను గుర్తించడానికి సులభతరంగా ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎ యస్ ఐ జోసెప్ తో పాటు సిబ్బంది చంద్ర శేఖర్,మనోహర్,ఖదీర్, తదితరులు పాల్గొన్నారు..

చెర్లోపల్లి గ్రామంలో రామాలయ పునర్నిర్మాణం..

రాయల్ జర్నలిజం (అన్నమయ్య జిల్లా బ్యూరో)అక్టోబర్ 18: ఒంటిమిట్ట మండల నడింపల్లి పంచాయతీలోని చెర్లోపల్లి గ్రామంలో రామాలయ పునర్నిర్మాణం. వైభవోపేతంగా వేదమంత్రాలతో మూడు రోజులపాటు జరిగింది. శుక్రవారం చివరి రోజు భాగంగా పురోహితులు వేదమంత్రాలతో తొలిత గణపతి పూజ ,మన్య సూక్తం, పుణ్యా వచనం,అభిషేకం, పంచామృత అభిషేకం, హోమం,గోపూజ, పూర్ణాహుతి సీతారామ లక్ష్మణులకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. తదుపరిభక్తులు స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం స్వామివారికి సమర్పించుకున్నారు. అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి (ఎమ్మెల్యే) ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దలుతదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర: హోంమంత్రి అనిత

అమరావతి: జగన్ కుట్రలన్నీ సమర్థంగా తిప్పికొడుతున్నామని హోంమంత్రి అనిత తెలిపారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడారు. రోజుకో అబద్ధం చెప్పి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర అని విమర్శించారు. ఆ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

ఎవరు తప్పు చేసినా చంద్రబాబు సహించరు: మండిపల్లి

క్రమశిక్షణకు సీఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ అన్నారు. ఎవరు తప్పు చేసినా ఆయన సహించరన్నారు. ప్రజలకు సుపరిపాలనే లక్ష్యంగా పార్టీ సమావేశం జరుగుతోందని చెప్పారు.

మెగా జాబ్ మేళా గోడపత్రిక ఆవిష్కరణ

రాయల్ జర్నలిజం,అద్దంకి, అక్టోబర్ 18:అద్దంకి పట్టణం లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో... అసిస్ట్ మరియు నిపుణ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అక్టోబర్ 29న అద్దంకి బంగ్లారోడ్ ఆర్%డ%బి గెస్ట్ హౌస్ నందు నిర్వహించబోయే మెగా జాబ్ మేళా పోస్టర్ ను శుక్రవారం అధికారులు విడుదల చేయటం జరిగింది. ఈ జాబ్ మేళాలో 1000 మందికి పైగా ఉద్యోగ కల్పనతో 25 కంపెనీలు పాల్గొననున్నాయని. 10వ తరగతి నుండి పీజీ వరకు చదువుకున్న యువతీ యువకులు ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ సెక్రెటరీ జాష్టి కృష్ణ నిపున అసోసియేట్ డైరెక్టర్, అద్దంకి మున్సిపల్ కమీషనర్ రవీంద్ర, ఎంపీడీవో శింగయ్య, తెదేపా నేతలు పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న పంచాయతీ పాలకవర్గ సభ్యులు

బలిజేపల్లిలో సిసి రోడ్డుకు శంకుస్థాపన

రాయల్ జర్నలిజం, వేమూరు (కొల్లూరు) అక్టోబర్ 18: పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బలిజేపల్లి గ్రామంలో శుక్రవారం పంచాయతీ సర్పంచ్ బొజ్జ వెంకాయమ్మ పంచాయితీ పాలకవర్గ సభ్యులు సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 20 లక్షల రూపాయల నిధులతో సి సి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు, పల్లె పండుగ కార్యక్రమం ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని సర్పంచ్ వెంకాయమ్మ తెలియజేశారు, కార్యక్రమంలో టిడిపి నాయకులు దోప్పలపూడి సుధాకర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, విశ్వం, గ్రామ పార్టీ అధ్యక్షులు నిజాంపట్నం సత్యనారాయణ, పరిసా సాంబశివరావు, పి ఓ ఆర్ డి శేఖర్ గ్రామ కార్యదర్శి సింధుజ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా నిలిపివేత

బాపట్ల పురపాలక సంఘం ప్రజలకు విజ్ఞప్తి

రాయల్ జర్నలిజం,బాపట్ల,అక్టోబర్ 18: నేటి నుండి బాపట్ల పట్టణం లో నీటి సరఫరా నిలిపివేస్తున్నామని బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు. బాపట్ల పట్టణంలో మంచినీటి సరఫరా అయ్యే పైపులైన్లు లీకులు ఏర్పడడంతో మరమ్మత్తుల కొరకు మంచి నీరు సరఫరా చేయలేక పోతున్నామని ,ప్రజలు గమనించి పురపాలక సంఘ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. మరమ్మత్తులు పూర్తయిన వెంటనే పట్టణ ప్రజలకు సురక్షితమైన మంచినీటిని సరఫరా చేస్తామని మున్సిపల్ కమిషనర్ ప్రజలకు తెలియజేశారు.

వైన్ షాప్ ఏర్పాట్లలో వివాదాలు

- తమకు వాటా కావాలంటూ జనసేన నేతల పట్టు
- మూడు రోజులైనా తెరు సుకోని షాప్

రాయల్ జర్నలిజం,వేమూరు (కొల్లూరు) అక్టోబర్ 18: ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన లిక్కర్ పాలసీ మేరకు లాటరీ ద్వారా షాపులు దక్కించుకున్న లైసెన్స్ దారులకు గ్రామాల్లో లిక్కర్ షాపుల ఏర్పాటుకు పూర్తిగా అంతరాయాలు ఏర్పడుతున్నాయి, స్థానిక అధికార పార్టీ నాయకులు తమకు షాపులో భాగస్వామ్యం ఇవ్వని ఎడల షాపులు నడిపించే ప్రసక్తే లేదని అడ్డుపడుతున్నారు, ఇప్పటికీ మూడు రోజులైనా షాపులు తెరవని పరిస్థితులు నెలకొన్నాయి, వివరాల్లోకెళ్తే వేమూరు మండలంలోని చావలి గ్రామంలో వైన్ షాప్ ఏర్పాటుకు లైసెన్స్ దారు ఊరు చివర షాపు ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు, కూటమి ప్రభుత్వంలోని భాగస్వామి పార్టీ అయినా జనసేన పార్టీ నేతలు షాపును తెరవనివ్వకుండా అడ్డగించారు, స్థానిక పోలీసులు,ఎక్సైజ్ పోలీసులు జోక్యం చేసుకున్న ఫలితం కానరాకపోవడంతో కొత్తగా ఏర్పాటు చేసుకున్న లిక్కర్ షాపుకు వచ్చినటువంటి లిక్కర్ను ఎక్సైజ్ అధికారులు పాత షాప్ లోనే తమ

స్వాధీనంలో ఉంచుకున్నారని తెలిసింది, గత రెండు రోజులుగా అధికార పార్టీ నేతలు,ఎక్సైజ్ అధికారుల ద్వారా పలు దఫాలు చర్చలు జరిగినప్పటికీ జనసేన నేతలు తమకు వాటాలు ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు, అసలు తమ గ్రామంలో లిక్కర్ షాపులు పెట్టొద్దని పంచాయతీ తీర్మానం కూడా చేసుకున్నామని అందుకు విరుద్ధంగా షాపులు పెడితే పరిణామాలు మరోలాగా ఉంటాయని లైసెన్స్ దారులను హెచ్చరించడంతో గత మూడు రోజుల నుంచి షాపులు మూసివేసి ఉంచారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన విక్రపాలసి ద్వారా ప్రభుత్వ ప్రకారం గా ఏర్పాటు చేసుకునేటువంటి షాపుల్లో కూడా అధికార పార్టీ నేతలు ఈ విధంగా అడ్డుకోవడం పట్ల పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. దీనిపై వేమూరు ఎక్సైజ్ వివరణ కోరగా చావలి లో వైన్ షాప్ ఏర్పాటుకు అక్కడ స్థానికులు కొంత వ్యతిరేకత చెబుతున్నారని గ్రామస్తులతో మాట్లాడి ఒప్పించే విధంగా ప్రయత్నిస్తున్నామని వివరించారు.

పాడి పరిశ్రమకు అత్యంత ప్రాధాన్యత

రాయల్ జర్నలిజం(భట్టిప్రోలు), అక్టోబర్ 18: భారత దేశంలో వ్యవసాయానికి అనుబంధంగా నడుస్తున్న పాడి పరిశ్రమ అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నదని అటువంటి పాడి పరిశ్రమను శ్రద్ధతో నిర్వచిస్తే అత్యధిక లాభాలను పొందడంతో పాటు కుటుంబాలు ఆర్థిక పురోగతి సాధ్యపడుతుందని హెరిటేజ్ ఫుడ్స్ సీఈవో శ్రీదీప్ కేశవన్ పేర్కొన్నారు. పాడి పరిశ్రమలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించవలసిన మెలకువలు తద్వారా అధిక లాభాలను పొందడం ఎలా అనే అంశాలపై అవగాహన సదస్సును భట్టిప్రోలు మండలం రాచూరు గ్రామంలో 319 ఎంసిసి సెంటర్ నందు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తర్వాత అత్యంత ప్రాముఖ్యత పొందిన పరిశ్రమ పాడి పరిశ్రమ అన్నారు. అటువంటి పరిశ్రమ స్థాపించి భట్టిప్రోలు మండలంలో గత 22 సంవత్సరాలుగా చక్కని నాణ్యత ప్రమాణాలతో హెరిటేజ్ సంస్థ పాడి రైతులకు అండగా నిలిచిందన్నారు. రైతులకు అందుబాటులో పశు దాణాను,పశువులకు కావలసిన మందులు తదితర సౌకర్యాలను అన్నివేళలా హెరిటేజ్ సంస్థ ద్వారా రైతులకు అందించడం జరుగుతుందన్నారు. గతంలో కేవలం పాల కేంద్రాల ద్వారా మాత్రమే రైతులతో సంబంధం కలిగిన హెరిటేజ్ సంస్థ త్వరలో తమ సేవలను పూర్తిస్థాయిలో ఆన్లైన్ చేయబోతున్నామని వివరించారు. ఇకపై రైతులకు అందించవలసిన సొమ్మును ప్రతి పది రోజులకు ఒక మారు నేరుగా రైతుల ఖాతాలకు పంపడం జరుగుతుందని దీని ద్వారా పాల కేంద్రాల ప్రతినిధులు వల్ల జరిగే జాప్యాన్ని నివారించడానికి కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా రానున్న రెండు సంవత్సరాలలో భట్టిప్రోలు హెరిటేజ్ కేంద్రం నుండి ఉత్పత్తిని రెండింతలమేర పెంచేందుకు సహకరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అందుకోసం రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇచ్చేందుకు హెరిటేజ్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. అంతేకాకుండా రైతులకు ఆర్థిక స్వావలంబన కలిగించేందుకు రుణ సౌకర్యం కూడా త్వరలో హెరిటేజ్ సంస్థ ద్వారా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ అవకాశాలను వినియోగించుకొని పాడి పరిశ్రమను ఆసరాగా చేసుకుని కుటుంబాలను అభివృద్ధి పథంలో నడుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ ఫుడ్స్ సీఈవో శ్రీదీప్ కేశవన్ తో పాటు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర హెరిటేజ్ ప్రొక్యూర్మెంట్ హెడ్ ఎస్ రామ మోహన్ రావు,జోనల్ హెడ్ వి దివాకర్,రీజినల్ హెడ్ పి నాగ అప్పారావు, భట్టిప్రోలు యూనిట్ ఇన్చార్జి యస్ కె ఖాదర్ వలీ, సూపర్వైజర్ జొన్న నాగేశ్వరరావు, రాచూరు పాల సేకరణ కేంద్రం ప్రతినిధి దీవి హరికుమార్,హెరిటేజ్ డైరీ సిబ్బంది, యూనిట్ ఇన్చార్జీలు సిహెచ్.శ్రీనివాసరావు (వినుకొండ), పి.సుధాకర్(చల్లగుండ్ల),బి శ్రీనివాసరావు (సంతమాగులూరు), భట్టిప్రోలు డైరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ నగర్‌లో పల్లె పండుగ కార్యక్రమం

రాయల్ జర్నలిజం (అన్నమయ్య జిల్లా బ్యూరో) అక్టోబర్ 18: మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూ నగర్ లో సీసీ రోడ్డుకు ఎంపీడీవో జి రెడ్డయ్య, పి ఆర్ ఏ ఈ సుబ్రహ్మణ్యం, జెఈ వెంకటపతి భూమి పూజ చేసి ప్రారంభించారు . ఎంపీడీవో జి రెడ్డయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా నెహ్రూ నగర్ నందు 120 మీటర్లు పొడవుతో 3 మీటర్లు వెడల్పుతో నాలుగు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పని దాదాపు జనవరిలోపు పూర్తి అవుతుందని చెప్పారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పల్లె పండుగ అనే కార్యక్రమాన్ని 14 నుంచి 20 వరకు పంచాయతీ వారోత్సవాలలో భాగంగా4500 కోట్లతో 25 రకాల పనులను చేయాలని నిర్ణయించారని పల్లెల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ, కాలువలు నీటి ఎద్దడి ఉన్నచోట బోర్లు, కరెంటు మొదలగు పనులన్నీ రాష్ట్రంలో జరుగుతున్నాయని ఈ కార్యక్రమాల వలన పల్లెల రూపు రేఖలు మారిపోతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు పి ఆర్ ఏ ఈ సుబ్రహ్మణ్యం, ఈ ఓ ఆర్ డి మేనేజర్స్, జై వెంకటపతి, ఎం రంగారెడ్డి కావాలి ఆంజనేయులు, జానకిడు చంద్రయ్య, సుంకర వెంకటరమణ, కట్టమీద ఆంజనేయులు, గంటా వెంకటకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, వట్టికాళ్ల రమణ, మార్లవాండ్లపల్లి ఓబులేసు, ఆంజనేయులు, జానకిడు అంజి, ఊరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

మహారాష్ట్ర ఎన్నికల వేళ.. చిక్కుల్లో సీఎం కుమారుడు

ముంబయి: అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గర పడుతోన్న తరుణంలో మహారాష్ట్ర లో రాజకీయాలు వాడీవేడీగా మారాయి. ఈ తరుణంలో సీఎం ఏక్‌నాథ్ శిందే కుమారుడు శ్రీకాంత్ శిందే పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిషేధాజ్ఞలున్నా ఉజ్జయిని మహాకాళి ఆలయంలోని గర్భగుడిలోకి ఆయన్ను అనుమతించడంపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. దాంతో అధికారులు విచారణకు ఆదేశించారు. శ్రీకాంత్ శిందే.. మహారాష్ట్ర థానె జిల్లాలోని కల్యాణ్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన గురువారం సాయంత్రం ఈ ఆలయానికి వెళ్లారు. భార్యతో కలిసి గర్భగుడిలోకి వెళ్లి పూజలుచేశారని ఆలయ వర్గాలు వెల్లడించాయి. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అయింది. సుమారు ఏడాది కాలంగా ఆ ఆలయ గర్భగుడిలోకి ప్రవేశంపై నిషేధం ఉండటంతో ఇది కాస్తా విమర్శలకు దారితీసింది. "సామాన్యులు దైవ దర్శనం కోసం గంటల కొద్ది క్యూలో నిలబడి వేచిచూస్తుంటే.. నిషేధం ఉన్నా వీఐపీలను మాత్రం అనుమతిస్తున్నారు. ఈ వ్యవహారం నిబంధనలకు విరుద్ధం" అని కాంగ్రెస్ స్పందించింది. ఉజ్జయిని జిల్లా కలెక్టర్, ఆలయ కమిటీ ఛైర్మన్ నీరజ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.." మేం ఎవరినీ గర్భగుడిలోకి అనుమతించలేదు. దీనిపై వెంటనే చర్యలకు ఆదేశించాను" అని వెల్లడించారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల వేళ ఈ విమర్శలేవీ పనిచేయవని, హరియాణాలో ఇలాగే తప్పుడు ప్రచారం చేస్తే.. ప్రజలు ఎలాంటి ఫలితాన్ని ఇచ్చారో అంతా చూశామని శ్రీకాంత్ శిందే వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే... ప్రస్తుతం మహారాష్ట్రలో ఎన్నికల వాతావరణం నెలకొంది. 288 స్థానాలున్న అసెంబ్లీకి నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. శివసేన, ఎన్సీపీ చీలిక తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశవ్యాప్తంగా ఈ రాష్ట్రంపై ఆసక్తి నెలకొంది. అసలైన శివసేన, ఎన్సీపీ ఏవో ప్రజలు తేల్చనున్నారు. మొత్తంగా ఆరు పార్టీలు.. భాజపా, శివసేన, ఎన్సీపీ, శివసేన (ఉద్ధవ్), ఎన్సీపీ (శరద్ చంద్ర పవార్), కాంగ్రెస్‌లకు ఈ ఎన్నికలు అగ్నిపరీక్షే అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మొక్కజొన్న విత్తన కంపెనీల మోసాలు అరికట్టాలి

నూజివీడు,రాయల్ జర్నలిజం అక్టోబర్ 18: మొక్కజొన్న విత్తన రైతులకు సీడ్ కంపెనీల నుండి అగ్రిమెంట్స్ ఇప్పించాలని, మొక్కజొన్న సీడ్ కంపెనీల మోసాలు అరికట్టాలని, విత్తన రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ విత్తన రైతుల సంఘం ఆధ్వర్యంలో నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం, వ్యవసాయ శాఖ ఏడి కార్యాలయం ముందు శుక్రవారం విత్తన రైతులు ధర్నా నిర్వహించారు. మొక్కజొన్న విత్తన రైతులను ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు. ఈ ధర్నా ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ నూజివీడు రెవిన్యూ డివిజన్ పరిధిలో అత్యధికంగా మొక్కజొన్న విత్తన ఉత్పత్తి పంట సాగు జరుగుతున్నదని చెప్పారు. మొక్కజొన్న విత్తన కంపెనీలు ఆర్గనైజర్ల ద్వారా రైతులకు మొక్కజొన్న విత్తనాలు ఇస్తున్నారన్నారు. కంపెనీలు చెబుతున్న దిగుబడులు రాక ప్రతి ఏటా విత్తన రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విత్తనాలు ఇచ్చే సందర్భంలో చెబుతున్న దిగుబడులకు పంట సాగు చేసిన తర్వాత వచ్చే దిగుబడులకు సంబంధం ఉండడం లేదన్నారు. అధిక దిగుబడులు వస్తాయని ఆశ చూపి రైతులతో విత్తన పంట సాగు చేయిస్తున్నారని వివరించారు. నష్టాలు వస్తున్న సందర్భాలలో సీడ్ కంపెనీలు స్పందించకుండా, నష్టపరిహారం ఇవ్వకుండా రైతులను మోసగిస్తున్నాయని విమర్శించారు. రైతులకు కంపెనీ నుండి ఎటువంటి అగ్రిమెంట్స్ ఇవ్వని కారణంగా రైతుకు న్యాయం జరిగే పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తన కంపెనీల నుండి రైతులకు అగ్రిమెంట్స్ ఇప్పించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విత్తన కంపెనీల ప్రతినిధులు, ఆర్గనైజర్లు, రైతులు, విత్తన రైతు సంఘం, రైతు సంఘాల నాయకులతో జాయింట్ సమావేశం జరిపి విత్తన రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. విత్తన రైతులకు వడ్డీ లేని పంట రుణాలు, సబ్సిడీపై ఎరువులు, పురుగు మందులు అందించాలన్నారు. విత్తన కంపెనీల మోసాలు అరికట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర విత్తన చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పంట నమోదులో సీడ్ మొక్కజొన్న పంటగానే నమోదు చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి. రాజు మాట్లాడుతూ నేటికీ చాలాచోట్ల విత్తన రైతులకు పంట బకాయిలు అందలేదన్నారు. రైతులను మోసగించడం తగదన్నారు. రైతులు చేస్తున్న ఆందోళనకు సిఐటియు సంఘీభావం ప్రకటిస్తోందని అన్నారు. ధర్నా అనంతరం సబ్ కలెక్టర్ ఆఫీస్ ఏవో ఉదయ భాస్కరరావు కు, ఏ డి ఏ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఘంటా పాపారావు, మండల అధ్యక్షులు ఎం. లెనిన్, మండల కార్యదర్శి పాలేటి సుభాష్ చంద్రబోస్, రైతు సంఘం, విత్తన రైతుల సంఘం నాయకులు బి.రాంబాబు, బి.గోవర్ధన రావు, ఆర్. మరియు దాసు, పి. శోభనాద్రి, కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ గాజు కన్ను ఏర్పాటుకై "ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజెషన్" ఆర్థిక సహాయం

రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 18: పుట్టుకతో ఒకే కంటి చూపూతో ఉన్న బాలికకు కృత్రిమ గాజు కన్ను ఏర్పాటు కు "ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజషన్" సభ్యుల సహకారం తో ఆర్థిక సహాయం అందించి. బాపట్ల మండలం పాండురంగపురం కు చెందిన 2వ తరగతి చదువుతున్న వెంకట మౌనిత ఒక కంటిచూపుతో ఇబ్బందిబడుతుండటంతో గుంటూరు శంకర కంటి ఆసుపత్రికి వెళ్ళగా మదురై తీసుకెళ్ళితే మెరుగైన వైద్యం తో గాజు కంటిని పెడతారు అని తెలిపగా, పేదరికంలో ఉన్న మౌనిత కుటుంబానికి ఆర్థిక స్థోమత లేక పోవటంతో " ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజెషన్" సభ్యులు చెల్లి అశోక్ కుమార్ ఆర్గనైజెషన్ దృష్టికి తీసుకురాగా ఆర్గనైజెషన్ సభ్యుల సహాయ సహకారాలతో మౌనిత కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. అధ్యక్షులు బంద్రేడ్డి గోపి మాట్లాడుతూ మరి కొంతమంది దాతలు, స్వచ్ఛంద సంస్థలు స్పందించి ముందుకు వచ్చి వెంకట మౌనిక ఆపరేషన్ కు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బంద్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు, యాసం రాజా రమేష్, బండి శ్రీనివాసరావు, కందుల శ్రీకాంత్, చెల్లి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రూ అప్ చార్జీల పేరుతో పేదలపై భారాలు తగదు

జీలుగుమిల్లి,రాయల్ జర్నలిజం అక్టోబర్ 18: ట్రూ అప్ చార్జీల పేరుతో పేదలపై భారాలు తగదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సబ్ స్టేషన్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి. సిపిఎం పార్టీ, జిల్లా కార్యదర్శి, ఏ.రవి మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించాలని అన్నారు. ప్రభుత్వం సర్దుబాటు చార్జీలు విధానం రద్దు చేయాలని, ట్రూ ఆఫ్ సర్దుబాటు అదనపు చార్జీలు వసూళ్లు నిలిపివేయాల న్నారు. రాష్ట్రంలో స్టార్ మీటర్ల వినియోగం వ్యతిరేకించాలని అన్నారు. ప్రభుత్వం ఉచిత కరెంట్ ఇస్తామని చెబుతూనే పేదలపై భారాలు మోపడం కూటమి ప్రభుత్వంకు తగదని అన్నారు. ప్రభుత్వం పేదలపై విద్యుత్ భారాలు మోపితే 2000 సంవత్సరం నాటి విద్యుత్ ఉద్యమం పునరావృతం అవుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం.

లక్ష్యాలను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలి: కలెక్టర్

ఏలూరు,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 18 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి, కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమేవేశపు హాలులో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల అమలును అధికారులతో కలెక్టర్ సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పేద ప్రజలు, రైతుల సంక్షేమానికి, గ్రామాలలో మౌలిక సదుపాయాలకు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. ప్రధానమంత్రి ఆవాసయోజన, ఫసల్ భీమా యోజన, పిఎం ఎంప్లాయిమెంట్ గ్యారంటీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సంసద్ ఆదర్శ్ యోజన, జల్ జీవన్ మిషన్, మాతృత్వ వందన యోజన, బీటీ బచావో , భేటీ పడావో, పరంపరాగత కృషి వికాస యోజన, , గ్రామ సడక్ యోజన, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, పిఎం పోషణ అభియాన్ , తదితర కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్ర భవనాలు, టాయిలెట్ల నిర్మాణం, సమగ్ర శిక్ష కార్యక్రమంలో అదనపు తరగతి గదుల నిర్మాణం, గ్రామ సడక్ యోజన పథకం కింద గ్రామాలలో రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో మరిన్ని కార్యక్రమాలు వేతనాలు పద్దు కింద చేపట్టి పూర్తి చేస్తే, జిల్లాకు మరిన్ని పనులు మంజూరయ్యే అవకాశం ఉందని, అధికారులు ఈ దిశగా కృషిచేయాలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, డిపిఓ అనురాధ, డిఆర్డిఏ పీడీ విజయరాజు, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖల జేడీ హబీబ్ భాష, నెహ్రూబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శర్మిష్ఠ, డీఈఓ అబ్రహం, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. సత్యనారాయణ రాజు, ఎంఐపి పీడీ రవికుమార్, ఉద్యానవనాలు శాఖ డిడి రామ్మోహన్, డ్వామా పీడీ కె.వి. సుబ్బారావు, ప్రభృతులు పాల్గొన్నారు.

చైర్ పర్సన్ దుర్గారాణి పరామర్శ

మండపేట(రాయల్ జర్నలిజం): మండపేట పట్టణం 20వ వార్డు గొల్లపుంత వైస్సార్ కాలని కి చెందిన వనపర్తి శామ్యూల్ కు సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కాలు గాయంతో చికిత్సపొందు తున్నారు.ఇటీవల గాయం తీవ్రతరమై కాలు కోల్పోయారు.విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట మాజీ షేక్%డ%షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా,వైసీపీ కార్యకర్తలు పేరూరి మాధవి,కాకాడ నూకరాజు,కొమ్మోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

కాళ్ళ,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 18 : రైతులు, భూ యజమానులు ప్రభుత్వం నిర్వహిస్తున్న రీ సర్వే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం కాళ్ల మండలం జక్కరం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన రీ సర్వే గ్రామ సభకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు భూ యజమానులు నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత ప్రభుత్వంలో నిర్వహించిన రీ సర్వేలకు సంబంధించిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు జిల్లాలోని అన్ని మండలాల్లో అక్టోబర్ 18 నుండి అక్టోబర్ 30 వరకు జరగనున్న రెవిన్యూ రీ సర్వే గ్రామసభలలో దరఖాస్తుచేసుకొని వారి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని అన్నారు. రీసర్వేకు సంబంధించిన అన్ని రకాల దరఖాస్తులను స్వీకరిస్తామని సంబంధించిన గ్రామాలలో జరిగే సభలలో కానీ మండల తాహసిల్దార్ కార్యాలయంలో కానీ సంబంధిత భూ యజమానులు అభ్యంతరాలను దరఖాస్తులు ద్వారా సమర్పించాలని అన్నారు. జిల్లాలో సర్వే పూర్తయిన గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల ద్వారా సమస్యలు ఉన్న భూ యజమానులు సద్వినియోగం చేసుకుని పరిష్కరించుకోవాలని కోరారు. తాహసిల్దార్ ఆధ్వర్యంలో రెవిన్యూ, సర్వే సిబ్బంది సమస్యలను అధ్యయనం చేస్తారని చెప్పారు. రైతులు, భూ యజమానులు రెవెన్యూ కార్యాలయాలయంనకు రావాల్సిన పని లేకుండా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు.

విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని సిపిఎం ధర్నా

కాకినాడ,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 18 : విద్యుత్ చార్జీల పెంపుదలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ కుళాయిచెరువు వద్ద ఉన్న ఏపీ ఈపీడీసీఎల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం రాజశేఖర్ మాట్లాడుతూ ట్రూఅప్ చార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రజలంతా వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం సర్దుబాటు చార్జీల పేరుతో 8,114 కోట్ల రూపాయల భారాన్ని విద్యుత్ వినియోగదారులపై మోపిందని విమర్శించారు.కరెంట్ బిల్లులే కాకుండా ఫిక్స్డ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీలు ఇలా రకరకాల పేర్లు పెట్టి జనాన్ని పీల్చిపిప్పి చేస్తున్నారని, అసలు చార్జీల కంటే కొసరు చార్జీలు ఎక్కువయ్యాయని గతంలో వాడుకున్న కరెంటుకు కూడా చార్జీలు చెల్లించాలని అంటున్నారని తెలిపారు. విద్యుత్ రంగాన్ని అదాని తదితర బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని నాగేశ్వరరావు విమర్శించారు. విదేశాలకు బొగ్గు సరఫరా చేసేది, బొగ్గు రవాణా చేసే ఓడరేవులు అదానీవేనని, ఇప్పుడు తాజాగా స్మార్ట్ మీటర్లు తయారు చేసే కంపెనీని అదానీ ప్రారంభించారని తెలిపారు. ఇలా విద్యుత్ రంగం మొత్తాన్ని అదానీ, కార్పొరేట్ల గుప్పెట్లోకి వెళ్ళేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని నాగేశ్వరరావు విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా హిందూజా సంస్థకు 1200 కోట్ల రూపాయలను అప్పనంగా చెల్లించారన్నారు. ఈ స్మార్ట్ మీటర్లతో అదాని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకే ప్రయోజనమని ప్రజలకు నష్టం, భారం అవుతుందని, అందుకే దీనిని ఆదిలోనే తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఇన్చార్జ్ డిఇకి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు దువ్వ శేష బాబ్జి , కెఎస్ శ్రీనివాస్, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, పలివెల వీరబాబు, సిహెచ్ రమణి, మలకా రమణ, కె వీరబాబు, కె సింహాచలం, టి రాజా, పి రామకృష్ణ, కె సత్తిరాజు, టిఈశ్వర రావు, వి రాజబాబు, సిహెచ్ విజయ కుమార్, సురేష్, ఎ ఏడుకొండలు, భూలక్ష్మి, చైతన్య రెడ్డి, రాణి తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఏర్పాటు చేయాలి: పురంధేశ్వరికి వినతి పత్రం

మండపేట(రాయల్ జర్నలిజం): మండపేట నియోజకవర్గం పరిధిలో జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ను ఏర్పాటు చేయాలని మండపేట బిజెపి కన్వీనర్ కోటిపల్లి సాయి రామ్ కోరారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర పార్టీ ద్వారా ప్రభుత్వ దృష్టి కి తీసుకువెళ్లాలని మండపేట నియోజకవర్గ కన్వీనర్ కె.వి.వి.సాయిరామ్ జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి గోడవర్తి రామచంద్రరావు లు బీజేపీ రాష్ట్ర ఇన్చార్జ్ సిద్దార్థ సింగ్ కి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో దొంగతనాల కట్టడికి పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి

ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆదేశం

ఏలూరు,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 18 : దేవాలయాల్లో దొంగతనాల కట్టడికి పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆదేశించారు. ప్రజలు కూడా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే 112 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఏలూరు అగ్రహారం పేరయ్య కోనేరులోని రామకోటి ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీరామ మందిరంలో చోరీ జరిగిన విషయాన్ని కమిటి సభ్యుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే చంటి,, హుటాహుటిన రామ మందిరానికి చేరుకున్నారు. పోలీసులను అప్రమత్తం చేశారు. ఆలయాన్ని పరిశీలించారు. ఏలూరు 1టౌన్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో అప్పటికే అక్కడికి చేరుకున్న క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాలు ఆధారాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యాయి. అనంతరం ఈ వ్యవహారంపై మాట్లాడిన ఎమ్మెల్యే చంటి,, చెడు వ్యసనాలే కొందర్ని చెడు మార్గంలో పయనించేందుకు ప్రేరేపిస్తున్నాయని పేర్కొన్నారు. చోరీకి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ రామాలయంలో జరిగిన చోరీ వ్యవహారంలో అమ్మవారి బంగారు మంగళసూత్రాలు, వెండివస్తువులు దొంగలు అపహరించినట్లు గుర్తించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు కొట్టు మధు వెంకట్రావు, కొట్టు మనోజ్, 10 వ డివిజన్ ఇంచార్జ్ బచ్చు మురళీకృష్ణ,చోడే బాలు, రామకోటి కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు నిషేధం

హోటల్ ,రెస్టారెంట్‌ల్లో తనిఖీలు

మండపేట(రాయల్ జర్నలిజం) : మండపేట పట్టణం లో ప్లాస్టిక్ కవర్లు నిషేధం అమలు చేస్తున్నామని మండపేట మునిసిపల్ కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. ఆయన ఆదేశాలతో శుక్రవారం మండపేట లోని పలు హోటళ్ళు, రెస్టారెంట్ లు, స్వీట్ షాప్ లో పారిశుధ్య నిర్వహణ తనిఖీ దారు ముత్యాల సత్తిరాజు, సానిటరీ సెక్రటరీ లు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయా హోటళ్ళు, రెస్టారెంట్ ల్లో వంటశాల లను పరిశీలించారు. శుభ్రత పరిశుభ్రత పాటించాలని కోరారు. అలాగే నిల్వ పదార్థాలు తయారు చేయొద్దని పేర్కొన్నారు. అనంతరం పట్టణం లో పలు దుకాణాల్లో తనిఖీ లు నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న వారిని హెచ్చరించారు. సంపూర్ణ ప్లాస్టిక్ కవర్లు నిషేధం కఠినం గా అమలు చేస్తామని పేర్కొన్నారు.వచ్చే నెల ఒకటి నుండి ఎక్కడైనా కవర్లు ఉంటె వారికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సానిటరీ సూపర్ వైజర్ లు చుండ్రు రామకృష్ణ, పాలపర్తి ప్రసాద్, సందక మహేష్, వెంకట్రావు, సచివాలయం సానిటరీ సెక్రటరీ లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల వద్దకు రైతు ప్రభుత్వం..

ప్రతీ గ్రామంలో రెవెన్యూ సదస్సులు

సీతానగరం (రాయల్ జర్నలిజం) ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెవెన్యు మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశాలతో శుక్రవారం రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు ప్రారంభం.రాజానగరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రత్యేక పర్యవేక్షణలో మండలంలోని కూనవరం గ్రామంలో ఏర్పాటు చేసిన భూ సమస్యల పరిష్కారం వేదిక (గ్రామ సభ) లో ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులకు, ప్రజలకు ఇది సువర్ణావకాశం అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మీ భూ సమస్యలను అనగా గత ప్రభుత్వంలో జరిగిన భూదోపిడి గాని, 22ఏ అక్రమాలు, రికార్డులు తారుమారు గానీ, అడంగల్ లోపాలు గాని, ఏ వన్ రిజిస్టర్ లోపాలు గాని, ఈనం (అండ్) లేక జిరాయితీ భూములు అవకతవకలు, ఆన్లైన్ టాంపరింగ్ గాని, సరిహద్దు వివాదాలు లేక ఏ ఇతర భూ సమస్యలను ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి గ్రామానికి తహశీల్దార్ తో పాటు రెవెన్యు అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారని . ఈ సందర్భంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి రమేష్ ,మండల స్థాయి అధికారులు,జనసేన, తెలుగుదేశం ,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్ల సాధనకు చట్టం చేయాలి

రాష్ట్ర స్థాయి సదస్సులో డిమాండ్ చేసిన దళిత సేనాని జిజ్జువరపు రవిప్రకాష్

ఏలూరు,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 18 : ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్ల కొరకు పార్లమెంటులో చట్టం చేయాలి దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ డిమాండ్ చేశారు. గురువారంప్రైవేటు రంగాలలో రిజర్వేషన్ల సాధనకు చట్టం చేయాలని రాష్ట్ర స్థాయి సదస్సును ప్రైవేటు రంగాల జాతీయ అధ్యక్షులు జై బాబు అధ్యక్షతన విజయవాడ గాంధీ నగర్ లోని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలోహో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జుజ్జువరపు రవి ప్రకాష్ పాల్గొని అయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కొరకు ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్లు కల్పించుటకు పార్లమెంటులో చట్టం తీసుకురావాలని అందుకు దళిత సేన పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని రవి ప్రకాష్ తెలియజేశారు. ఈసమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, విజయవాడ మాజీ మేయర్ తాడి శకుంతల, దళిత సేన ఏలూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు శ్రీకాకొల్లు స్టాలిన్, వివిధ పార్టీలకు చెందిన నేతలు, వివిధ కుల సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

ఇమామ్ , మౌజన్ల జీతాలు తక్షణమే విడుదల చేయాలి..

మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ ఆరిఫ్

సీతానగరం (రాయల్ జర్నలిజం)ఆదాయం లేని మసీదులకు ప్రభుత్వం ఇచ్చే ఇమామ్ మౌజన్ ల గౌరవ వేతనాలు అందించడంలో జాప్యం చేస్తే మసీదుల నిర్వహణ ఎలా సాధ్యమవుతుందని జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ ఆరిఫ్ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక జాంపేటలోని తన కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ గౌరవ వేతనం పొందు తున్న మసీదులు 118 ఉన్నాయని, గత ఆరు మాసాలుగా గౌరవ వేతనాలు లేక ఇమామ్ లు, మౌజనులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేక గ్రామాలలోని మసీదుల నిర్వాహకులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని అన్నారు. ముస్లింల ఆర్థిక స్థితిగతులను అధ్యాయం చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని గత ప్రభుత్వం 5000 ఉన్న ఇమామ్ గౌరవ వేతనాన్ని పదివేలకు పెంచుతూ, 3000 గా ఉన్న మౌజన్ గౌరవ వేతనాన్ని 5 వేలకు పెంచుతూ మసీదుల నిర్వహణను సులభతరం చేయడం మాత్రమే కాక, తమ ప్రభుత్వ హయాంలోని గత ఐదేళ్లలో ఒక్క నెల కూడా బకాయి లేకుండా చెల్లించామని అన్నారు. మరి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఉన్న 118 మసీదులకే గాక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు నాలుగువేల పైచిలుక మసీదులలో ఒక్క మసీదుకు కూడా గౌరవ వేతనం అందించకపోవడం వెనుక కారణం ఏమిటని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గౌరవ వేతనాలను పెంచుతామని ఇచ్చిన హామీను నెరవేర్చాలని, ఏప్రిల్ నెల నుంచి సెప్టెంబర్ నెలల వరకు ఉన్న ఆరు నెలల గౌరవ వేతనాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని 'భువన' జిల్లా ఫస్ట్

అనపర్తి(రాయల్ జర్నలిజం): తూర్పుగోదావరి జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పీఎం శ్రీ పాఠశాలలకు నిర్వహించిన వివిధ పోటీల్లో భాగంగా నృత్య విభాగంలో అనపర్తి గర్ల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థిని యన్. భువనప్రియ జిల్లాలో ప్రథమంగా నిలిచింది. రాజమండ్రిలో జరిగిన వివిధ పోటీల్లో గర్ల్స్ హై స్కూల్ నుంచి వివిధ విభాగాలు పోటీల్లో పాల్గొన్నారని అందులో విద్యా వైభవ్ విభాగంలో తొమ్మిదవ తరగతి విద్యార్థిని భువన ప్రియ ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం ప్రథమ స్థానం సాధించి జిల్లా ఉప విద్యా శాఖాధికారి నారాయణ మరియు జిల్లా అధికారుల చేతుల మీదగా సర్టిఫికెట్ అందుకుందని ప్రధాన ఉపాధ్యాయిని కె.కల్యాణి తెలియజేశారు. తరువాత రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలలో ఈమె పాల్గొంటుందని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొని ప్రథమంగా నిలిచిన భువనను మరియు వివిధ విభాగాల్లో పాల్గొని ప్రశంసలు పొందిన విద్యార్థినులను వారికి అన్ని విధాలుగా సహకరించిన ఉపాధ్యాయులు ఆర్. సరిత, ఎస్ సూర్యనారాయణ రెడ్డి,వై బి ఎస్ ఆచార్యులను ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ నల్లమిల్లి విజయలక్ష్మి మరియు ఎస్ ఎమ్ సి సభ్యులు అభినందించారు.

ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు గెజిటెడ్ హోదా కల్పిస్తూ జీవో విడుదల

అమరావతి : ఏపీ రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే జీవో ఎంఎస్ నంబర్ 39 పేరుతో తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల్లో, ఏపీఎస్ ఆర్టీసీ (ప్రభుత్వ సేవల్లో ఉద్యోగులను విలీనం చేయడం) చట్టం-2019లోని నిబంధనలకు అనుగుణంగా "ప్రజా రవాణా శాఖ"గా నిర్ణయించబడినట్లు తెలిపారు. 2020 జనవరి 1 నుండి, ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనం అయ్యారని స్పష్టంగా పేర్కొన్నారు.

రవాణా శాఖలో ఉద్యోగుల వర్గీకరణకు ప్రభుత్వం ఆదేశాలు: రవాణా శాఖలోని వివిధ కేడర్‌ల ఉద్యోగులు ప్రభుత్వంలోని సంబంధిత కేడర్‌లతో సరిపోల్చాలని ప్రభుత్వానికి అభ్యర్థించారు. ఈ ప్రతిపాదన ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. 2022 సంవత్సరంలో, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు రివైజ్డ్ పే స్కేల్స్‌కు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయలేదు. అయితే, 2022 జూన్ 3న ప్రజా రవాణా శాఖకు సంబంధించి రివైజ్డ్ పే స్కేల్స్-2022ని అమలు చేస్తూ జీవో ఎంఎస్ నంబర్ 113 మరియు 114 పేరుతో ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లోని వివిధ కేడర్‌ల ఉద్యోగులను గెజిటెడ్ స్థాయిలుగా వర్గీకరించడానికి ప్రభుత్వం ఆమోదం కోరినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ కమిషనర్‌ను, ఉద్యోగుల వివిధ కేడర్‌లను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వర్గీకరించడానికి సరైన ప్రతిపాదనలు పంపాలని ఆదేశించింది. అయితే, పే స్కేల్‌లు, అధికార పరిధి, పోస్ట్ స్వభావం వంటి అంశాల ఆధారంగా ప్రభుత్వ రవాణా శాఖ ఉద్యోగులను గెజిటెడ్ మరియు నాన్-గెజిటెడ్ గ్రూపులుగా వర్గీకరించడం సాధ్యం కాదని కమిషనర్ స్పష్టం చేశారు. 2023 జూన్ 19న, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగుల కేడర్‌లను ప్రభుత్వ ఉద్యోగులతో సరిపోల్చడానికి వివరణాత్మక సమర్థన అందించడం ద్వారా ఆ సమస్య పరిష్కారమైంది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లోని వివిధ కేడర్‌లను ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సరిపోల్చడంపై సమస్య పరిష్కరించడంతో, ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణ విభాగం (ఏపీపీటీడీ) రాష్ట్ర సేవలలోని వివిధ తరగతులను 5 గెజిటెడ్ స్థాయిలుగా వర్గీకరించేందుకు ప్రపోజల్ పంపించింది. దీనిని పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ కమిషనర్ పరిశీలించి, జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంతో సంప్రదించారు. 2024 జనవరి 4న, జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ వివిధ వర్గాల ఉద్యోగులకు "గెజిటెడ్" హోదాను కేటాయించే ప్రతిపాదనను అంగీకరించింది. అందుకు సంబంధించి, ప్రజా రవాణా శాఖ రాష్ట్ర సేవలను ఐదు గెజిటెడ్ స్థాయిలుగా వర్గీకరించిన నోటిఫికేషన్ మంగళవారం విడుదల చేయబడింది.

గెజిటెడ్ హోదాలు: వివరాలు

1. లెవల్-1: అసిస్టెంట్ మేనేజర్లు (ఫైనాన్స్, ట్రాఫిక్, పర్సనల్, స్టాటిస్టిక్స్, మెటిరియల్ పర్చేజ్), నర్సింగ్ సూపరింటెండెంట్, చీఫ్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ ఇంజినీర్లు (సివిల్, ఎలెక్ట్రికల్, మెకానికల్) ఉద్యోగులకు ఈ స్థాయి కేటాయించారు.

2. లెవల్-2: జూనియర్ స్కేల్ సర్వీస్ ఉద్యోగులకు గెజిటెడ్ హోదా అందించారు.

3. లెవల్-3: సీనియర్ స్కేల్ సర్వీస్ ఉద్యోగులు (డివిజనల్ మేనేజర్, సమాన పోస్టుల్లో ఉన్న వారు)కు ఈ స్థాయి కేటాయించారు.

4. లెవల్-4: స్పెషల్ స్కేల్ సర్వీస్ ఉద్యోగులు (రీజినల్ మేనేజర్, సమాన పోస్టుల్లో ఉన్న వారు)కు ఈ గెజిటెడ్ హోదా అందించారు.

5. లెవల్-5 : సూపర్ స్కేల్ సర్వీస్ ఉద్యోగులు (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్)కు ఈ స్థాయి కేటాయించారు.

దీనిపై తదుపరి చర్యలను ప్రజా రవాణా డిపార్ట్‌మెంట్ కమిషనర్ తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఇక 60 రోజులే.. రైల్వే ముందస్తు రిజర్వేషన్ల గడువు తగ్గింపు

దిల్లీ: రైళ్లలో ముందుగా బెర్తులు రిజర్వు చేసుకోవడానికి ఇప్పటివరకు ఉన్న 120 రోజుల గరిష్ఠ గడువును 60 రోజులకు తగ్గిస్తూ రైల్వేబోర్డు నిర్ణయం తీసుకొంది. నవంబరు 1 నుంచి ఇది అమల్లోకి రానుంది. ప్రస్తుత గడువుతో ఈ నెల 31 వరకు చేసుకునే ముందస్తు రిజర్వేషన్లు చెల్లుబాటవుతాయి. 60 రోజుల కంటే ఎక్కువ వ్యవధికి ఇప్పటికే టికెట్లు రిజర్వు చేసుకున్నవారు వాటిని రద్దు చేసుకోవాలంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. పగటిపూట ప్రయాణాలు జరిగే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ముందస్తు రిజర్వేషన్ గడువు (ఏఆర్‌పీ) ఇప్పటికే తక్కువగా ఉన్నందువల్ల దానిని మార్చడం లేదని రైల్వేబోర్డు తెలిపింది. విదేశీ ప్రయాణికులకు ప్రస్తుతం ఉన్న 365 రోజుల గడువులో ఎలాంటి మార్పు లేదని పేర్కొంది. గతంలో ఏఆర్‌పీ 30-60 రోజులే ఉండేది. 2015 మార్చి 25 నుంచి దీనిని 120 రోజులకు పెంచారు. 1981-85 మధ్య, 2012-13 మధ్య కూడా 120 రోజుల గడువు అమల్లో ఉండేది. నాలుగు నెలల ముందుగా టికెట్లు బుక్ చేసుకుంటున్నవారిలో సగటున 21% మంది ఆ తర్వాత వివిధ కారణాలవల్ల వాటిని రద్దు చేసుకుంటున్నారు. మరో 4-5% మంది ప్రయాణికులు తమ టికెట్లు రద్దు చేసుకోవడం లేదు.. ప్రయాణం కూడా చేయడంలేదు. దీనివల్ల బెర్తులు వృథా కావడం, ఒకరి బదులు మరొకరు ప్రయాణించడం, కొందరు రైల్వే సిబ్బంది లబ్ధి పొందడం వంటివి జరుగుతున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. నిజమైన ప్రయాణికులకు అవకాశం కల్పించడానికే ముందస్తు రిజర్వేషన్ గడువును తగ్గించినట్లు పేర్కొంది. ప్రత్యేక రైళ్లపై ప్రణాళిక రూపొందించడం వీలవుతుందని పేర్కొంది. బెర్తుల వృథాను అరికట్టవచ్చని, అక్రమ బుకింగ్‌లు తగ్గి, నిజమైన ప్రయాణికులకు ఎక్కువ టికెట్లు అందుబాటులోకి వస్తాయని తెలిపింది.

వచ్చే రెండేళ్లలో రవాణా ఖర్చులు మరింత తగ్గనున్నాయి..

న్యూఢిల్లీ : తమ మంత్రిత్వ శాఖ అనేక హైవేలను, ఎక్స్‌ప్రెస్‌వేలను నిర్మిస్తుండటంతో వచ్చే రెండేళ్లలో భారతదేశ లాజిస్టిక్స్ ఖర్చు జీడీపీలో 9 శాతానికి తగ్గిపోతుందని కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. నీతి ఆయోగ్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం భారతదేశంలో లాజిస్టిక్స్ ఖర్చు 14 శాతంగా ఉంది.. యూరప్?, అమెరికాలో లాజిస్టిక్స్ ధర దాదాపు 12 శాతం ఉందని ఆయన వెల్లడించారు. చైనాలో లాజిస్టిక్స్ ధర దాదాపు 8 శాతం ఉందని తెలిపారు. ఇక, మన దేశంలో లాజిస్టిక్స్ ఖర్చులు 2021- 22 ఆర్థిక సంవత్సరానికి జీడీపీలో 7.8 శాతం నుంచి 8.9 శాతం మధ్య ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. అయితే 2022- 23లో ఇది జీడీపీలో 14- 18 శాతంగా నమోదు అయిందని చెప్పారు. ఇది ప్రపంచ సగటు దాదాపు 8 శాతం కంటే చాలా ఎక్కువ అని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ ఇంధనాలు, జీవ ఇంధనాలను ఎగుమతి చేసేందుకు భారత్‌కు భారీ అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మిథనాల్ తయారీకి నాణ్యత లేని బొగ్గును కూడా ఉపయోగపడుతుందని చెప్పారు. భారత ఆటోమొబైల్ పరిశ్రమను ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో నిలపాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు నితిన్ గడ్కరీ వెల్లడించారు.

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు బిగుస్తున్న ఉచ్చు.. అరెస్ట్ వారెంట్ జారీ

అమరావతి : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై అరెస్టు వారెంట్ జారీ అయింది. బంగ్లాదేశ్‌కు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ వారెంట్ జారీ చేసింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారాయి. విధిలేని పరిస్థితుల్లో ప్రధానిగా ఉన్న షేక్‌హసీనా పదవి నుంచి వైదొలిగారు. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో హసీనా భారతదేశంలో ఆశ్రయం పొందుతున్నారు. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు జరిగిన మారణహోమం, ఇతర నేరాల ఆరోపణలపై హసీనాపై ఐసీటీకి 60కి పైగా కంప్లయింట్స్ వచ్చాయి. వాటిపై ట్రైబ్యునల్ దర్యాప్తు చేస్తోంది. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమెను బంగ్లాదేశ్‌కు రప్పిస్తామని, ఆమెపై అరెస్టు వారెంట్లు జారీ చేస్తామని ఐసీటీ నూతన ప్రాసిక్యూటర్ గతంలో పేర్కొన్నారు. హసీనాను బంగ్లాదేశ్‌కు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తుందని ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత ప్రభుత్వాన్ని కోరింది. తాజాగా షేక్ హసీనాపై ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ అరెస్టు వారెంట్ జారీ అయింది. నవంబరు 18లోగా తమ ముందు హాజరుకావాలని ఆదేశించింది. హసీనాతో పాటు ఆమె హయాంలో ఎంపీలకు జారీ చేసిన దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లాదేశ్ హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

విశాఖ ఎయిర్ పోర్టులో కొత్తరకం టాక్సీ సర్వీస్..!

అమరావతి : విశాఖ ఎయిర్పోర్టులో ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖ పోలీసులు ఆధ్వర్యంలో ప్రీపెయిడ్ టాక్సీ సర్వీస్ ని ప్రారంభించారు విశాఖ పోలీస్ కమిషనర్ శంక బ్రతా బాగ్చి, డిసిపి మేరీ ప్రశాంతి, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ రాజారెడ్డి. ఈ క్రమంలో సీపీ శంఖ భ్రత బాగ్చి మాట్లాడుతూ.. దేశ విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు సురక్షితంగా తమ గమ్య స్థానాలకు వెళ్లడానికి ఈ ప్రీపెయిడ్ టాక్సీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. రాత్రి సమయంలో ఎయిర్పోర్టుకి చేరుకున్న మహిళలకు ఈ ప్రీపెయిడ్ టాక్సీ సర్వీస్ ఎంతో రక్షణగా ఉంటుంది. ప్రతి ప్రీపెయిడ్ టాక్సీలకు GPS సిస్టం అమరచడం జరిగింది. ఏ కారణం చేతనైనా అనుకున్న సమయానికి వెహికల్ గమ్యస్థానానికి చేరకపోతే తక్షణమే ఆ టాక్సీ ఎక్కడ ఉందో గుర్తించవచ్చు. బయట నుంచి వచ్చే విమాన ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు వెళ్లడానికి ప్రీపెయిడ్ టాక్సీ సర్వీస్ కేంద్రం వద్ద ధరలు పట్టిక ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులు మోసపోకుండా ఉంటారు. ప్రీపెయిడ్ టాక్సీ నడిపే డ్రైవర్లందరూ పూర్తి శిక్షణ కలిగి ఉండడంతో పాటు వారి పర్సనల్ డేటా కూడా మా పోలీస్ దగ్గర ఉండడంతో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉంటాయి అని అన్నారు.

ఏపీలో మధ్యాహ్న భోజనం మెనూలో మార్పులు!

అమరావతి : ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం పేరు మారింది. అప్పటివరకు జగనన్న గోరుముద్దగా ఉన్న ఈ పథకం. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనంగా పేరు మారింది. అన్నా క్యాంటీన్లకు డొక్కా సీతమ్మ పేర్లు పెడతామని పవన్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. పవన్ హామీ మేరకు మధ్యాహ్నం భోజన పథకానికి ఆ పేరు పెట్టింది చంద్రబాబు సర్కార్. అయితే అప్పటివరకు జగన్ సర్కార్ అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం మెనూను సైతం మార్చింది.

-ప్రతి సోమవారం కూరగాయల పలావ్, కోడిగుడ్డు కూర, వేరుశనగ బెల్లం చిక్కి అందించాలని నిర్ణయించారు.

-మంగళవారం పులిహోర, దొండకాయ పచ్చడి, ఉడికించిన కోడిగుడ్డు, రాగి జావా

-బుధవారం కూరగాయ అన్నం, ఆలూ కుర్మా, ఉడికించిన కోడిగుడ్డు, వేరుశనగ బెల్లం చిక్కి

-గురువారం సాంబార్ బాత్/ లెమన్ రైస్, టమోటా పచ్చడి, ఉడికించిన కోడిగుడ్డు

-శుక్రవారం అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడిగుడ్డు, వేరుశెనగ బెల్లం చిక్కి

-శనివారం ఆకుకూర అన్నం, పప్పు చారు, రాగి జావా, స్వీట్ పొంగల్ అందిస్తూ వస్తున్నారు.

మరింత పౌష్టికాహారం

అయితే రాష్ట్రంలో నిత్యవసరాల ధరలు పెరగడంతో మధ్యాహ్నం లో నాణ్యత తగ్గినట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో క్వాలిటీ పెంచుతూ మెనూలో కీలక మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. దీపావళి నుంచి అమలకు శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం. రెగ్యులర్ భోజనంతో పాటు వారంలో ఐదు రోజులు ఇస్తున్న గుడ్డును.. మూడు రోజులపాటు వేపుడుగా.. మరో మూడు రోజులు కుర రూపంలో ఇవ్వనున్నారు. రాగిజావ తో పాటు వారంలో కొన్ని రోజులు కేక్, డ్రై ఫ్రూట్స్ లడ్డును అందిస్తారు. వారంలో ఒకరోజు అరటిపండును కూడా ఇచ్చేందుకు నిర్ణయించారు. మొత్తానికి అయితే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ మధ్యాహ్న భోజన పథకాన్ని మెరుగుపరచడం విశేషం.

రష్యా కోసం 10 వేల మంది ఉత్తర కొరియన్ సైనికులు..!

న్యూఢిల్లీ : సుదీర్ఘకాలంగా రష్యా- ఉక్రెయిన్ల మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధంలో వేలాదిమంది మృతి చెందారు. ఈ క్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సంచలన ఆరోపణలు చేశారు. ఉత్తర కొరియా నుంచి 10 వేల మంది సైనికులు రష్యా తరఫున యుద్ధంలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. ఈమేరకు నాటో ప్రధాన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. 'ఉక్రెయిన్‌పై యుద్ధానికి ఉత్తర కొరియాకు చెందిన వ్యూహాత్మక సిబ్బంది, అధికారులను రష్యా పంపినట్లు మా నిఘా వర్గాల నుంచి సమాచారం వచ్చింది. ఉత్తర కొరియాకు చెందిన 10వేల మంది సైనికులు వారి స్వదేశంలో శిక్షణ పొందుతున్నారు. మా రెండు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంలో మూడో దేశం పాల్గొనడం ప్రపంచయుద్ధానికి దారితీస్తుంది' అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. రష్యాతో యుద్ధం ముగించడానికి తన విజయ ప్రణాళికను చర్చించేందుకు యూరోపియన్ యూనియన్ నాయకులు, నాటో రక్షణ మంత్రులతో చర్చించేందుకు జెలెన్‌స్కీ బ్రస్సెల్స్‌లో సమావేశమయ్యారు. ఈసందర్భంగా తన విజయ ప్రణాళికను అమలుచేస్తే వచ్చే ఏడాదిలోగా ఈ యుద్ధం ముగుస్తుందని వెల్లడించారు. అదేవిధంగా నాటో సభ్య దేశాల్లో సభ్యత్వానికి ఉక్రెయిన్‌కు అర్హత ఉందన్నారు. ఇదిలాఉండగా.. జెలెన్‌స్కీ చేసిన ఆరోపణలపై నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రూట్టే స్పందించారు. యుద్ధంలో ఉత్తర కొరియా పాల్గొంటున్నట్లు ఎటువంటి ఆధారాలు లేవన్నారు. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధంలో ఉత్తర కొరియా రష్యాకు ఆయుధాల సరఫరాతో వారికి మద్దతిస్తుందని వెల్లడించారు. ఈసందర్భంగా ఉక్రెయిన్‌కు అందించే సైనిక, వాయు, రక్షణ వ్యవస్థలు, మందుగుండు సామగ్రి, క్షిపణుల వంటి సాయాన్ని వేగవంతం చేయాలని ప్రపంచదేశాల నాయకులు పిలుపునిచ్చారు. నాటోలో ఉక్రెయిన్‌కు స్థానం ఉందని.. కానీ, అది ఎప్పుడు చేరుతుందో చెప్పలేమని పునరుద్ఘాటించారు. 32 మిత్ర దేశాలు రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ గెలుపునకు సహకరిస్తాయని పేర్కొన్నారు.

పరవళ్ళు తొక్కుతున్న పెన్నా నది

కడప: వైఎస్ఆర్ జిల్లా పెన్నా నదిలో తుఫాను కారణంగా గత మూడు రోజుల నుంచి ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా పెన్నా నదికి భారీగా వరద నీరు చేరుకుంది. లో కాజ్ వే పూర్తిగా నీటిలో మునిగి పోయింది. మండల యంత్రాంగం లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. పెన్నా నది నందు నీటి మట్టం పెరగడంతో పరిసర ప్రాంతాలకు ఎవరు వెళ్లవద్దని సిద్ధవటం మండలం ఎస్సై చిరంజీవి హెచ్చరిక జారీ చేశారు. లో కాజ్ వే వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తూ ఉందని ఆ ప్రాంతాల వద్దకు ఎవరూ వెళ్లవద్దని తెలియజేశారు.

ఆర్టీసీలోకి మరో 150 ఎలక్ట్రిక్ బస్సులు

హైదరాబాద్ : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో క్రమంగా ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెంచడంపై టీజీఎస్ఆర్టీసీ దృష్టి సారించింది. అందులో భాగంగా ఇప్పటికే గ్రేటర్ హైదరాబాద్‌లో 187, జిల్లాల్లో 87 ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టగా.. నాలుగు నెలల్లో గ్రేటర్ పరిధిలో మరో 150 బస్సులను రోడ్డెక్కించేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుపై గ్రేటర్ ఆర్టీసీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే కంటోన్మెంట్, మియాపూర్, హెచ్‌సీయూ, జేబీఎస్ డిపోల్లో చార్జింగ్ స్టేషన్లు అందుబాటులో ఉండగా, తాజాగా హయత్‌నగర్, రాణిగంజ్ డిపోల్లో మరో రెండు చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు.

అంబానీకి భారీ షాక్- జియో రేట్ల దెబ్బకు ఎంతమంది ఎగిరిపోయారో తెలుసా ?

అమరావతి : దేశంలో మొబైల్ ఆపరేటింగ్ వ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకున్న రెండు, మూడు సంస్థలు ఎప్పటికప్పుడు ఇష్టారాజ్యంగా రేట్లు పెంచుకుంటూ పోతున్నాయి. ప్రీపెయిడ్, పోస్టు పెయిడ్ తో సంబంధం లేకుండా అన్ని ప్లాన్ల రేట్లను యూజర్లు కళ్లు మూసి తెరిసే లోగా పెంచేస్తున్నాయి.దీనికి ఎన్నో సాకులు కూడా చెప్తున్నాయి. అయితే వీరి గుత్తాధిపత్యానికి చెక్ పడే రోజులు కూడా దగ్గర్లోనే ఉన్నట్లు తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. దేశంలోనే అతిపెద్ద మొబైల్ ఆపరేటర్ అయిన రిలయన్స్ జియో తాజాగా అన్ని ప్రీపెయిడ్, పోస్టు పెయిడ్ ప్లాన్ల రేట్లను పెంచేసింది. ఆరంభంలో కాల్స్, డేటా అన్నీ ఉచితం అంటూ ఈ రంగంలోకి ఎంట్రీ ఇచ్చిన జియో ఎప్పటికప్పుడు ఇలా రేట్లను పెంచుకుంటూ పోతోంది. అయితే గతంలో పెంచిన రేట్లన్నీ ఓ ఎత్తు. ఈసారి పెంచిన రేట్లు మరో ఎత్తుగా పరిస్థితి మారిపోయింది. దీంతో యూజర్లు కూడా అంతే ఘాటుగా జియోకు షాకులు ఇచ్చేస్తున్నారు. జియో తాజాగా రేట్లు పెంచిన తర్వాత కస్టమర్లు ఒక్కొక్కరిగా ఈ నెట్ వర్క్ ను వీడటం మొదలుపెట్టేశారు. ఇదే క్రమంలో జియో ఏకంగా కోటీ 9 లక్షల యూజర్లను కోల్పోయింది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో క్వార్టర్ లోనే ఈ కోటీ 9 లక్షల మంది జియోను వీడినట్లు గణాంకాలు చెబుతున్నాయి. తద్వారా ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ కు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లు భావిస్తున్నారు. వీరిలో చాలా మంది ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ కు మారిపోతున్నట్లు తెలుస్తోంది.మరోవైపు జియో తమ 5జీ సబ్‌స్క్రైబర్ బేస్ ను 17 మిలియన్లు పెంచుకున్నట్లు ఓవరాల్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గతంలో జియో 5జీ యూజర్ బేస్ 130 మిలియన్లుగా ఉండగా ఇప్పుడు అది కాస్తా 147 మిలియన్లకు చేరుకుంది. అలాగే ఏఆర్పీయూ కూడా 181.7 నుండి 195.1కి పెరిగింది. కానీ జియో ఓవరాల్ యూజర్ల సంఖ్య మాత్రం క్షీణిస్తోం ది. ఇది ఇలాగే కొనసాగితే రిలయన్స్ కు మరిన్ని షాకులు తప్పేలా లేవు.

అమరావతి నిర్మాణం కోసం ఆ 30 మందికి పిలుపు...!

అమరావతి : ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి. వచ్చే రెండు నెలల కాలంలో పనుల ప్రారంభానికి టెండర్లు పిలవాలని నిర్ణయించారు. అటు ప్రపంచ బ్యాంకు, ఏడీబీ అమరావతికి రూ 15 వేల కోట్ల రుణంకు ఆమోదించింది.ముందుగా మధ్యలో నిలిచిన నిర్మాణాల పూర్తి పైన సీఆర్డీఏ ఫోకస్ చేసింది. ఇదే సమయంలో సీఆర్డీఏ అమరావతి పనుల కోసం ప్రత్యేకంగా 30 మంది కన్సల్టెంట్లను నియమించుకునేందుకు సిద్ధమైంది.

కన్సెల్టెంట్లు : అమరావతి నిర్మాణ పనుల కు సంబంధించి కార్యాచరణ సిద్ధం అవుతోంది. టెండర్లు పిలిచేలా కసరత్తు మొదలైంది. ఇందుకు సంబంధించిన పనులు సీఆర్డీఏ ప్రారంభించింది. అసంపూర్తిగా నిర్మాణాలు జరిగిన వాటిని ముందుగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇందు కోసం టెండర్లను వచ్చే నెల పిలవనున్నారు. ఇక, ప్రపంచ బ్యాంకు.. ఏడీబీ నుంచి వచ్చే రూ 15 వేల కోట్ల రుణం తో చేపట్టే పనుల గురించి ఇప్పటికే సీఆర్డీఏ ప్రాజెక్టు రిపోర్టు సమర్పించింది. ఆ పనుల ఖరారు కోసం కన్సెల్టీల నియామకం చేసుకోవాలనే సూచనలు అందాయి.

కసరత్తు : దీంతో, అమరావతి పరిధిలో సీఆర్డీఏ చేపట్టే వేర్వేరు పనుల కోసం మొత్తంగా 30 మంది కన్సెల్టీల కోసం సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానించనుంది. ఖరారైన కన్సెల్టెన్సీ సంస్థ ఇచ్చే డీపీఆర్ ఆధారంగా పనులు ముందుకు వెళ్లనున్నాయి. ఈ కన్సెల్టెన్సీల నియామకం పైన ఇప్పటికే సీఆర్డీఏ కసరత్తు పూర్తి చేసింది. నిర్మాణాలకు టెండర్లు పిలవటానికి ముందే ఈ కన్సెల్టెన్సీల నియామక ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఇందు కోసం ఎంత మేర ఖర్చు చేయాల్సి ఉంటుందనేది ఒక అంచనాకు వచ్చారు.

నియామకాలు : ఈ కన్సెల్టెంట్ల నియామక ప్రక్రియకు సంబంధించి పూర్తి నివేదికను ప్రభుత్వానికి సీఆర్డీఏ సమర్పించనుంది. ప్రభుత్వం నుంచి ఆమోదం రాగానే వీరి నియామక ప్రక్రియ కోసం టెండర్లను పిలవనుంది. ఇప్పటికే ఒకటి రెండు సంస్థలను ఆమోదించారు. గతంలో ఇక్కడే పనులు చేపట్టిన ఆర్‌వి అసోసియేట్స్, కెఎంసి ప్రాజెక్టు వంటి వాటి నియామకాలు పూర్తయ్యాయి. అదే విధంగా కావాల్సిన స్థాయిలో మిగిలిన కన్సెల్టెంట్ల నియామకాలను పూర్తి చేయాలని.. ఆ వెంటనే నిర్మాణాల టెండర్లను పిలవాలనే విధంగా సీఆర్డీఏ కసరత్తు వేగవంతం చేసింది.

డ్రోన్ ఫుటేజ్: హమాస్ -చీఫ్ -చివరి క్షణాలు- భయానక స్థితిలో..!

న్యూఢిల్లీ : గాజా ప్రధాన కేంద్రంగా తన మధ్య ఆసియా దేశాల్లో కార్యకలాపాలను ఉధృతంగా కొనసాగిస్తోన్న మిలిటెంట్ గ్రూప్ హమాస్ ఆట కట్టించింది ఇజ్రాయెల్.దాని అధినేత యాహ్యా సిన్వర్‌ను మట్టుబెట్టింది. గురువారం సాయంత్రం గాజాపై నిర్వహించిన డ్రోన్ దాడిలో ఆయన హతం అయ్యారు.గత ఏడాది ఇదే అక్టోబర్‌లో ఇజ్రాయెల్‌లో నిర్వహించిన నరమేధానికి ప్రతీకారాన్ని తీర్చుకున్నట్టయిందని, యాహ్యా సిన్వర్ హత్యతో హమాస్ ఇక ఇప్పట్లో కోలుకోలేకపోవచ్చనే వాదనలు వినిపిస్తోన్నాయి. ఈ ఘటనను అమెరికా సహా వివిధ దేశాలు స్వాగతించాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ స్పందించారు. ఇజ్రాయెల్ సాధించిన గొప్ప విజయంగా అభివర్ణించారు. 2023 అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌ను గట్టి దెబ్బ కొట్టింది హమాస్. సరిహద్దులకు ఆనుకుని ఉన్న పలు ప్రాంతాలను తమ ఆధీనంలోకి తెచ్చుకుంది. గాజా సరిహద్దు వెంబడి ఉన్న ఉన్న ఇజ్రాయెల్ గ్రామాలపై విరుచుకుపడింది. స్థానికులను బందీలుగా పట్టుకుంది. ఇప్పటికీ అనేక మంది పైగా ఇజ్రాయెలీలు హమాస్ ఆధీనంలో ఉన్నారు.అప్పటి నుంచీ తరచూ ప్రతీకార దాడులకు దిగుతూ వచ్చింది ఇజ్రాయెల్. హమాస్ రాజకీయ విభాగం అధినేత ఇస్మాయిల్ హనియాను హతమార్చింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో ఈ ఏడాది జులైలో ఇస్మాయిల్ బస చేసిన భవనంపై భీకర దాడికి దిగింది. ఈ దాడిలో ఆయనతో పాటు బాడీగార్డ్ మరణించారు.ఇస్మాయిల్ మరణించిన విషయాన్ని ఇరాన్, హమాస్ ధృవీకరించాయి. ఈ దాడి వెనుక ఇజ్రాయిల్ ప్రమేయం ఉందని ఆరోపించాయి. దాని తరువాత కూడా ఇజ్రాయెల్ తన దాడులను ఆపలేదు. మరింత తీవ్రతరం చేసింది. లెబనాన్‌లో హమాస్ మిలిటెంట్లు, సానుభూతిపరులను పేజర్ బాంబులతో దాడి చేసింది.ఇప్పుడు తాజాగా గాజాలోని రఫా జిల్లాలో హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను మట్టుపెట్టింది. దీనికి సంబంధించిన ఓ వీడియోను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ విడుదల చేసింది. డ్రోన్‌తో చిత్రీకరించిన వీడియో ఇది. గాజాలో హమాస్ సిన్వర్ నివసించిన అపార్ట్‌మెంట్‌పై నిర్వహించిన దాడులు ఇందులో రికార్డ్ అయ్యాయి.ఐడీఎఫ్‌కు చెందిన 828 బ్రిగేడ్, షిన్ బెట్ ఇంటర్నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వహించిన జాయింట్ ఆపరేషన్ ఇది. ఈ దాడుల్లో పూర్తిగా ధ్వంసమైన ఓ భవనంలో సోఫాపై కూర్చున్న స్థితిలో కనిపించాడు యాహ్యా సిన్వర్ ఈ వీడియోలో. అప్పటికే అతను ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. అతని చెయ్యి పూర్తిగా తెగిపోయింది. ఒక చేత్తో తన ముఖాన్ని దాచుకుంటూ చేతికి అందిన ఓ కర్రను ఐడీఎఫ్ డ్రోన్‌పైకి విసరడం ఇందులో చూడొచ్చు.ఆ అపార్ట్‌మెంట్‌లో సిన్వర్ ఒక్కడే ఉన్నాడని ఐడీఎఫ్ ప్రకటించింది. అతని వెంట హమాస్ టెర్రరిస్టులు గానీ, ఇజ్రాయెలీ బందీలుగా గానీ లేరని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ హగరి తెలిపారు. అదే అపార్ట్‌మెంట్‌లో కొన్ని తుపాకులు, 40,000 విలువ చేసే తమ దేశ కరెన్సీ ఉన్నట్లు గుర్తించామని అన్నారు.

"సూపర్ సిక్స్" అమలు పై ప్రభుత్వం కీలక నిర్ణయం..!

అమరావతి :ఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కేంద్రంలో జమిలి దిశగా అడుగులు పడుతున్నాయి. తాజాగా చండీఘడ్ లో జరిగిన ఎన్డీఏ సమావేశంలో చంద్రబాబు, పవన్ పాల్గొన్నారు.జమిలి ఎన్నికల ప్రస్తావన వేళ పాలనలో వేగం పెంచాలని నిర్ణయించారు. అందులో భాగంగా సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా కసరత్తు ప్రారంభించారు. ఈ సమయంలోనే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

బడ్జెట్ ప్రతిపాదనలు

ఏపీ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలు పైన ఫోకస్ చేసింది. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టలేదు. దీని పైన రాజకీయంగా విమర్శలు వస్తున్నాయి. దీంతో.. పూర్తి స్థాయి బడ్జెట్‌ను నవంబరు రెండో వారంలో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఎన్నికల కారణంగా గత వైసీపీ ప్రభుత్వం ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టింది. కూటమి ప్రభుత్వం సైతం ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ను ప్రతిపాదించింది. ఇక, ఇప్పుడు పూర్తి స్థాయి బడ్జెట్ దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి అసెంబ్లీ అధికారులకు ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయి.

హామీల అమలు

కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తరువాత ఆర్థిక పరిస్థితుల పైన పూర్తి అధ్యయనం తరువాతనే బడ్జెట్ ప్రతిపాదించాలని నిర్ణయించింది. అందులో భాగంగా జూలైలో ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. కీలక రంగాల పైన శ్వేత పత్రాలు విడుదల చేసారు. ఈ సారి బడ్జెట్ లో ప్రభుత్వం ప్రధానంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు దిశగా కేటాయింపులు చేస్తుందని తెలుస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం

ముగిసే లోగా తల్లికి వందనం అమలు చేయాలని.. ఇందు కోసం రూ 12 వేల కోట్లు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అదే విధంగా కొత్త పెన్షన్లు, రేషన్ కార్డుల పైన బడ్జెట్ ప్రవేశ పెట్టే సమయంలో ప్రభుత్వం ప్రకటన చేయనుంది.

కసరత్తు

ప్రభుత్వం ఈ సారి 2.90 లక్షల కోట్ల రూపాయల వ్యయంతో బడ్జెట్ ను ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. ఈ కేటాయింపుల్లో ప్రధానంగా సూపర్ సిక్స్ హామీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. దీపావళి నుంచి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభం కానుంది. అదే విధంగా సంక్రాంతికి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం తో పాటుగా తల్లికి వందనం అమలు దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అదే విధంగా ప్రభుత్వం బడ్జెట్ లో తమ ప్రాధాన్యత అంశాల పైన స్పష్టత ఇవ్వనుంది. దీంతో..ఆర్థిక శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు.

దీపావళికి అనంతపురం, కర్నూలుకు అదిరిపోయే గిఫ్ట్ ప్రకటించిన నరేంద్రమోడీ

అమరావతి : పండగల దృష్ట్యా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుండటంతో భారతీయ రైల్వే సాధారణంగానే ప్రత్యేక రైళ్లను నడిపి రద్దీని నియంత్రిస్తుంటుంది. దీపావళి, చత్ పండగలు వస్తుండటంతో అనంతపురం, కర్నూలు మీదుగా రెండు ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే నడుపుతోంది.బెంగళూరు నుంచి కలబురిగి వరకు నడిచే ఈ రైళ్లు అక్టోబరు 30, నవంబరు రెండు తేదీల్లో అందుబాటులో ఉంటాయి. 06533 నెంబరుతో ప్రత్యేక రైలుగా బెంగళూరులోని శ్రీ విశ్వేశ్వరయ్య టెర్మినల్(ఎస్ఎంవీటీ) రాత్రి 9.15 గంటలకు బయలుదేరి తర్వాత రోజు ఉదయం 7.40 గంటలకు కలబురిగి చేరుకుంటాయి.

12 జనరల్ బోగీలు

06534 నెంబరుతో ఈనెల 31, నవంబరు మూడు తేదీల్లో అందుబాటులో ఉండే ప్రత్యేక రైలు కలబురిగి నుంచి ఉదయం 9.35 గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 8.00 గంటలకు బెంగళూరు ఎస్ఎంవీటీకి చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైళ్లకు యలహంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, అదోని, మంత్రాలయం, రాయచూర్, కృష్ణ, యాదగిరి, షాబాద్ స్టేషన్లలో హాల్టింగ్ సౌకర్యం ఉంది. మూడు స్లీపర్ బోగీలు, రెండు ఏసీ త్రీటైర్ బోగీలు, 12 జనరల్ బోగీలు, లగేజీ, బ్రేక్ వ్యాన్, దివ్యాంగుల బోగీతో సహా 19 బోగీలతో ఈ రైలు బయలుదేరుతుంది.

అదనపు బోగీల ఏర్పాటు

పండగల సీజన్ ను దృష్టిలో ఉంచుకొని నాలుగు రైళ్లకు అదనపు కోచ్ లను ఈస్ట్ కోస్ట్ రైల్వే ఏర్పాటు చేసింది. అక్టోబరు 16 నుంచి 19 వరకు రూర్కెలా-గుణపూర్ రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ (18117) రైలు, గుణపూర్ - రూర్కెలా రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ (18118) రైలుకు ఈనెల 17 నుంచి 20 వరకు ఒక స్లీపర్ క్లాస్ కోచ్ యాడ్ చేశారు.పండుగ సీజన్‌లో వెయిట్‌లిస్ట్ చేసిన ప్రయాణికుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి నాలుగు రైళ్లకు అదనపు కోచ్‌లు పెంచాలని ఈస్ట్ కోస్ట్ రైల్వే నిర్ణయించింది.రూర్కెలా-జగ్దల్‌పూర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (18107) రైలుకు, జగ్దల్‌పూర్ -రూర్కెలా ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (18108) రైలుకు 19, 20 తేదీల వరకు ఒక స్లీపర్ కాచ్ బోగీని అదనంగా కలిపారు.

విజయవాడ నుంచి తెనాలికి ఆర్టీసీ బస్సులో వెళ్లిన షర్మిల-కారణమిదే..!

అమరావతి : ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇవాళ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. విజయవాడ నుంచి తెనాలికి ఆమె ఇవాళ ఆర్టీసీ బస్సులో వెళ్లారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్లో తెనాలి వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కిన షర్మిల..మధ్యలో ప్రయాణికులతో పిచ్చాపాటీ మాట్లాడారు. వారి కష్టాల్ని అడిగి తెలుసుకున్నారు. షర్మిల తమ బస్సు ఎక్కడంతో వారు కూడా ఆశ్చర్యపోయారు. కాసేపటి తర్వాత ఆమెకు తమ ఇబ్బందులు చెప్పుకున్నారు. ఈ దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.విజయవాడ-తెనాలి బస్సు ఎక్కిన వైఎస్ షర్మిల మధ్యలో మహిళా ప్రయాణికుల పక్కనే కూర్చుని వారితో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు కాకపోవడంపై వారు ఏమనుకుంటున్నారో తెలుసుకునే ప్రయత్నం చేశారు. హామీ అమలు కోసం వారు ఎదురుచూస్తున్నట్లు ఆమెకు చెప్పారు. దీంతో ఉచిత బస్సు ప్రయాణం హామీ కోసం గట్టిగా అడగాలని షర్మిల మహిళా ప్రయాణికులకు సూచించారు. అలాగే ప్రభుత్వాన్ని కూడా వెంటనే ఈ హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా పాలసీల పేరుతో టైంపాస్ చేస్తున్నారంటూ షర్మిల నిన్న ప్రెస్ మీట్ పెట్టి విమర్శలు గుప్పించారు. అంతటితో ఆగకుండా ఇవాళ నేరుగా మహిళా ప్రయాణికుల వద్దకే వెళ్లి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకునే వరకూ షర్మిల పోరాటం కొనసాగించేందుకు సిద్ధమైనట్లు అర్థమవుతోంది.చంద్రబాబు అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైపోయిందని, ఇప్పటివరకూ ఉచిత బస్సు పథకం అమలు చేయలేదని షర్మిల ఆరోపించారు. తాను ప్రయాణిస్తున్న బస్సులో ఉన్న మహిళలు చంద్రబాబు ఉచిత బస్సు ఏమైందని అడుగుతున్నారని తెలిపారు. తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలోకి రాగానే ఉచిత బస్సు అమలు చేశారని, కానీ ఏపీలో మాత్రం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆర్టీసీ బస్సు ప్రయాణికుల్లో 20 లక్షల మంది మహిళలే ఉన్నారని, దీంతో నెలకు 300 కోట్లు ఖర్చవుతుందన్నారు. మహిళలపై మీకున్న చిత్తశుద్ధి ఇదేనా అని అడిగారు.

కేజ్రీవాల్ నిర్ణయం కలిసొచ్చేదెవరికి..!

న్యూఢిల్లీ : మహారాష్ట్ర.. జారండ్ లో ఎన్నికల సమరం పతాక స్థాయికి చేరింది. రెండు రాష్ట్రాల్లోనూ కూటమి లే ప్రధానంగా పోటీలో ఉన్నాయి. హర్యానా, జమ్మూ కాశ్మీర్ ఫలితాల తరువాత ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల పైన జాతీయ స్థాయిలో ఆసక్తి కనిపిస్తోంది.అయితే, ఈ రెండు రాష్ట్రాల్లో పార్టీ పైన ఆప్ తీసుకున్న నిర్ణయం సంచలనంగా మారుతోంది. కేజ్రీవాల్ తాజా నిర్ణయం ఈ రెండు రాష్ట్రాల్లో ఎవరికి కలిసి వస్తుందనేది ఇంట్రస్టింగ్ గా మారింది.

కేజ్రీ కీలక నిర్ణయం : ఆమ్ ఆద్మీ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్ర, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా ఉండాలనే నిర్ణయానికి వచ్చింది. త్వరలో ఢిల్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పూర్తిగా అక్కడే ఫోకస్ చేయాలని కేజ్రీవాల్ భావిస్తున్నారు. దీని వెనుక అనేక కారణాలు తెర మీదకు వస్తున్నాయి. తాజాగా జరిగిన హర్యానా ఎన్నికల్లో ఆప్ కు అనూహ్య ఫలితాలు ఎదురయ్యాయి. కాంగ్రెస్ తో సీట్ల విషయంలో విభేదించి ఒంటరిగా పోటీ చేసిన ఆప్ ను హర్యానా ప్రజలు ఆదరించలేదు. ఎక్కడా ఒక్క సీటు కూడా దక్కలేదు. అయితే, కాంగ్రెస్ - బీజేపీ మధ్య గెలుపు ను డిసైడ్ చేసిన ఒక్క శాతం కంటే ఎక్కువ ఓట్లు మాత్రం ఆప్ దక్కించుకుంది.

ఢిల్లీ పై నజర్ : హర్యానా ప్రభావంతో కేజ్రీవాల్ జాగ్రత్త పడ్డారు. తమ కంచుకోట ఢిల్లీ పైనే ప్రధానంగా ఫోకస్ చేయాలని డిసైడ్ అయ్యారు. దీంతో, మహారాష్ట్ర తో పాటుగా జార?ండ్ లోనూ పోటీకి దూరంగా ఉండాలనే నిర్ణయానికి వచ్చారు. తొలుత మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీకి ఆప్ ఆసక్తి చూపించింది. కానీ, పార్టీ అధినాయకత్వం మాత్రం రాష్ట్ర యూనిట్ కు పోటీ పైన స్పష్టత ఇవ్వలేదు. దీంతో, అక్కడ ఇండియా కూటమికి మద్దతు ఇచ్చే అవకాశం ఉందనే అంచనాలు మొదలయ్యాయి. అదే విధంగా జార?ండ్ లో ఆప్ కు ఏ మాత్రం పట్టు లేదు. రెండు రాష్ట్రాల్లో బీజేపీ వ్యతిరేక ఓటులో చీలక రాకూడదనే కేజ్రీవాల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు.

ప్రాబల్యం లేకనే : 2019లో ఆప్ మహారాష్ట్రతో పాటుగా జార?ండ్ లోనూ పోటీ చేసింది. మహారాష్ట్రలో ఆ ఎన్నికల్లో ఆప్ 24 సీట్లకు పోటీ చేయగా.. 23 స్థానాల్లో డిపాజిట్ కోల్పోయింది. అదే విధంగా జార?ండ్ లో ఆప్ ఆ ఎన్నికల్లో 81 స్థానాలకు గాను 26 నియోజకవర్గాల్లో పోటీ చేసింది. అన్ని చోట్ల డిపాజిట్ కోల్పోయింది. దీంతో..ఇప్పుడు రెండు రాష్ట్రాల్లోనూ పోటీ చేయకూడదని డిసైడ్ అయింది. పరోక్షంగా ఇప్పుడు కాంగ్రెస్ కూటమికి సహకరించి.. ఢిల్లీ ఎన్నికల్లోనూ బీజేపీ వ్యతిరేక ఓటు చీలకుండా వారి మద్దతు పొందాలనేది కేజ్రీవాల్ వ్యూహంగా కనిపిస్తోంది. దీంతో.. ఇప్పుడు కేజ్రీవాల్ నిర్ణయం ఎవరికి మేలు చేస్తుంది.. ఢిల్లీలో ఎలాంటి సమీకరణాలకు కారణమవుతుందనేది వేచి చూడాలి.

మళ్లీ హీటెక్కిన ఆళ్ళగడ్డ-అఖిల వార్నింగ్‌లు-సుబ్బారెడ్డి కౌంటర్లు..!

అమరావతి : రాయలసీమలోని ఆళ్లగడ్డ నియోజకవర్గం మరోసారి రాజకీయాలతో వేడెక్కింది. అదీ అధికార టీడీపీ నేతల సవాళ్లు, ప్రతి సవాళ్లతోనే హీటెక్కింది. దీనికి కారణం ఆళ్లగడ్డ టీడీపీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఒకప్పటి ఆమె తండ్రి భూమా నాగిరెడ్డి అనుచరుడు, ఇప్పుడు ప్రత్యర్థి ఏవీ సుబ్బారెడ్డి.వీరిద్దరి మధ్య సాగుతున్న సవాళ్లు, ప్రతిసవాళ్ల మధ్య ఏం జరగబోతోందనే టెన్షన్ ఇప్పుడు ఆళ్ళగడ్డను భయపెడుతోంది.భూమా అఖిలప్రియ, ఏవీ సుబ్బారెడ్డి వర్గాల మధ్య కొన్నేళ్లుగా ఉద్రిక్తతలు నెలకొన్నాయి. వీరిద్దరూ టీడీపీలో ఉండటంతో సయోధ్య కుదర్చడం అధిష్టానానికే సాధ్యం కావడం లేదు. దీంతో ఇరువురినీ సంతృప్తి పర్చేందుకు చంద్రబాబు కొన్నేళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఇందులో సుబ్బారెడ్డి కూడా తనతో సమానంగా ఎదగడం ఇష్టం లేని ఎమ్మెల్యే అఖిలప్రియ.. మళ్లీ నోరు విప్పారు. సుబ్బారెడ్డికి లేటెస్టే వార్నింగ్ ఇచ్చారు.ఏ.వి.సుబ్బారెడ్డి ఆళ్ళగడ్డను వదిలి వెళ్లాలని నంద్యాల ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అల్టిమేట్ జారీ చేయడంతో వారిద్దరి మధ్య వివాదం మరింత ముదిరింది. దీంతో ఏ.వి.సుబ్బారెడ్డి నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. తాజాగాఇరు వర్గాలకు సంబంధించిన వర్గీయులు ఒకరిపై ఒకరు రాళ్ల దాడికి తెగబడిన సంఘటనలు ఉన్నాయి అయితే ఈరోజు ఉదయం ఏవి సుబ్బారెడ్డి ఆళ్లగడ్డలోని తన నివాసానికి చేరుకున్నారు.ఆయన రాకను తెలుసుకున్న పోలీసులు ఆయన నివాసం వద్ద భారీ స్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేశారు. ఏవీ సుబ్బారెడ్డి ఆళ్లగడ్డను వదిలి వెళ్లాలని ఎమ్మెల్యే అఖిలప్రియ అల్టిమేట్ జారీ చేయడంతో ఎవరో చెప్తే తాను ఎందుకు బయటకు వెళ్లాలంటూ సుబ్బారెడ్డి ప్రశ్నించారు..దీంతో ఏం జరుగుతుందో అన్న టెన్షన్ నెలకొంది.

Omar Abdullah's Cabinet Passes Resolution On J&K Statehood, PDP Reminds Him Of Article 370 Promise

The Jammu and Kashmir Cabinet headed by Chief Minister Omar Abdullah has passed a resolution for the restoration of statehood in the Union Territory.News agency IANS quoted official sources as saying that the resolution was passed during the first cabinet meeting on Thursday. The meeting was presided over by the Chief Minister and was attended by Deputy Chief Minister Surinder Choudhary and ministers Sakeena Masood Itoo, Javed Ahmad Rana, Javaid Ahmad Dar and Satish Sharma."The draft of the resolution has been prepared and the Chief Minister will travel to New Delhi in a couple of days to hand over the draft of the resolution to Prime Minister Narendra Modi, urging him to restore statehood to Jammu and Kashmir," IANS quoted sources as saying. Meanwhile, Waheed Para of Mehbooba Mufti's People's Democratic Party (PDP), in an X post termed the step a "ratification" of the abrogation of Article 370."Omar Abdullah's first resolution on statehood is nothing less than ratification of the August 5th, 2019 decision. No resolution on Article 370 and scaling down the demand to mere statehood is a huge setback, especially after seeking votes on the promise of restoring Article 370," Para's post read.On August 19 this year, Omar Abdullah, while releasing his party manifesto, had said his party would continue the struggle to restore "Article 370 and 35A"."We will continue to fight politically for Article 370. The manifesto is an assur-

ance that we will not stay silent on these issues. The Supreme Court (SC) has in the past upheld Article 370 three times. Can't we expect a situation where the Supreme Court will change its recent decision? The Bharatiya Janata Party (BJP) did not accept its defeat despite three orders by the Supreme Court in favour of Article 370. Why should we?" Abdullah had said."We are determined to have Statehood restored. The Government of India has already made this promise to the Supreme Court. If it does not restore statehood willingly, we will pursue justice through the court. With statehood, the government of Jammu and Kashmir will have the powers required to fulfil promises," he had said.The erstwhile state of Jammu and Kashmir was bifurcated into two Union Territories of Jammu and Kashmir and Ladakh on August 5, 2019, when Article 370 was abrogated by the Centre.Meanwhile, the BJP targetted Omar Abdullah over the passage of the resolution and said the Chief Minister was playing a "political stunt".Speaking exclusively to CNN-News18, BJP's spokesperson in Jammu and Kashmir, Sunil Sethi, said, "After taking a U-turn on Article 370, Omar Abdullah is now playing a political stunt on the issue of statehood.""He (Omar Abdullah) said the Central government led by PM Modi and Union Home Minister Amit Shah has already stated that statehood will be restored at an appropriate time," Sethi said.In an X post on Friday, Jammu and Kashmir People's Conference chief Sajad Lone said the cabinet of Jammu and Kashmir does not reflect the will of the people of the Union Territory. He also said he "failed to understand" why the resolution should not have been reserved for Assembly."I very humbly state that will of the people of J and K is reflected in the Assembly and not in the cabinet. Cabinet is a majoritarian institution of governance. It does not reflect all shades and opinions as per the will of the people of J and K. All across the country, to the best of my knowledge, Assembly is the proper institution for addressing major issues like that of statehood or Article 370. When the NC Government passed a resolution on autonomy they passed it in the Assembly not through a cabinet resolution. What has changed now. Fail to understand why this resolution should not have been reserved for Assembly," (sic), Lone's X post read. "Would have loved to see which way BJP and other parties vote on statehood and on Article 370 resolution when it is presented in the Assembly. And I am cutting and pasting a few lines out of the NC manifesto for 2024 Assembly elections," he added.On Thursday, National Congress president Farooq Abdullah expressed confidence that the Centre would soon restore statehood to Jammu and Kashmir."We have talked about statehood before and even today, the Supreme Court has agreed to hear an application seeking restoration of Statehood within two months. I am sure the Government of India will soon restore it," Abdullah said while talking to reporters. When asked whether the National Conference would raise the issue of Article 370 or pass a resolution against it in the Assembly, Abdullah said that they would need to return to court to present their argume nts.The Supreme Court on Thursday said it will consider listing a plea seeking time-bound restoration of statehood to Jammu and Kashmir.Senior advocate Gopal Sankaranarayanan, appearing for applicants, urged a bench comprising Chief Justice of India (CJI) DY Chandrachud and Justices JB Pardiwala and Manoj Misra that the plea needed an urgent hearing.The fresh application was filed by Zahoor Ahmad Bhat, an academician, and Khurshaid Ahmad Malik, a socio-political activist, in Jammu and Kashmir.On December 11, 2023, the Supreme Court had unanimously upheld the revocation of Article 370 of the Constitution and ordered that assembly elections be held there by September 2024. The court had also said that Jammu and Kashmir's statehood should be restored "at the earliest".

Nidhi Malik from Delhi to J&K, Rajshekhar Sent to Arunachal Pradesh, See the List

A significant transfer of IAS officers has taken place in Delhi. Nidhi Malik and Ram Niwas Sharma have been transferred from Delhi to Jammu and Kashmir, while IAS officer Rajshekhar has been sent to Arunachal Pradesh.Additionally, Bipul Pathak has been brought from Jammu and Kashmir to Delhi. M Raju has been transferred from Puducherry to Jammu and Kashmir, and IAS officer Sougat Biswas has been moved from Arunachal Pradesh to Jammu and Kashmir. Rashmi Singh has also been transferred from Jammu and Kashmir to Delhi, and Yasha Mudgal has been sent from Jammu and Kashmir to Puducherry.

Overview of IAS Transfers

This is not the first major administrative reshuffle in Delhi this year. In July, Lieutenant Governor Vinay Kumar Saxena initiated several transfers of IAS and DANICS officers. In this round, eight IAS officers were transferred, with six of them being long-standing officers who had been awaiting postings since 1996 to 2008 from the Arunachal Pradesh-Goa-Mizoram central cadre.The department stated that IAS officer Anbarasu from the 1996 batch was appointed as Principal Secretary in the Public Works Department and given the additional charge of CEO at the Delhi Jal Board. Nikhil Kumar was appointed Secretary for Land and Building, while Chanchal Yadav took over as Secretary for the Home Department. Aarti Sharma from the 2010 batch was assigned to the Delhi Development Authority (DDA), and Jitendra Yadav, also from the 2010 batch, became the Additional Commissioner at the DDA. Ravi Jha from the 2011 batch was appointed as the new Deputy Commissioner of Delhi.This latest transfer list reflects ongoing efforts to enhance governance efficiency and accountability across various regions.

Why did the railways change the rules for advance ticket booking? Know the reason behind this..

Just before Diwali, the Railways has made a big change in the booking timing of train tickets. Taking an important decision regarding advance ticket booking, the Railways said that now passengers will be able to book tickets for their journey only 60 days in advance instead of 120 days.This new rule will come into effect from November 1, 2024. But, do you know why the Railways has taken this decision and on which trains this rule will not apply? According to the new rule of Railways, from November 1, 2024, passengers will be able to book tickets in advance only up to 60 days before their date of travel. Railways has also clarified that this period of 60 days will be considered excluding the date of train travel. However, till October 31, 2024, the old rules of booking i.e. the time limit of 120 days will remain applicable.On which trains the new rule will not apply.Railways have informed us that this new rule will not apply to some special trains, like the Taj Express and Gomti Express. No change has been made to the booking rules for these trains. Apart from this, the facility of booking for up to 365 days for foreign tourists will remain as before, that is, this rule will not have any effect on foreign travelers.

Black marketing will be stopped.

Railways also said that currently, only 13 percent of the passengers book tickets 120 days in advance, while most of the passengers book tickets up to 45 days before their journey. Due to such a long time limit in advance booking of tickets, the problems of ticket cancellation and refund

increase. The new rule is expected to effectively stop black marketing of tickets, which will benefit the passengers and make the system more transparent.This decision of the Railways has been taken keeping in mind the increasing demand for tickets during festivals and the problems of black marketing so that the passengers do not face any inconvenience in ticket booking.

Joint probe rules out sabotage, takes intersection into account

New Delhi: The joint inspection note of a passenger-freight train collision near Chennai last week, prepared by seven senior railway officials, suggests the train might have derailed at the intersection point.Another report of a three-member committee of senior railway officials had earlier raised the apprehension of sabotage after finding some loosened or opened parts during site inspection.However, the contents of the joint note, prepared soon after the accident, do not mention any sabotage angle.A railway spokesperson said the joint report cannot conclusively tell the reasons of the accident but it can be one of the inputs for the Commissioner of Railway Safety to prepare the final investigation report.The Mysuru-Darbhanga Bagmati Express rammed into a stationary freight train at the Kavaraipettai railway station in the Chennai rail division at around 8.30 pm on October 11, leaving severalpassengers injured."The ex-

perts who have prepared the joint note didn't say that they found any mechanical part opened or loosened at the accident site. Instead, they found nuts, bolts, rails, tongue rail, and other similar items in broken condition," said a safety expert after analysing the inspection report.He added: "The kind of damage these seven officials have recorded in the joint note goes on to show that the train derailed at the intersection point of the main line and the loop line."The safety expert's assertion gets support from the data logger's yard simulation video in which it appeared that the train was moving on the main line as well as the loop line."As the train can move in only one direction, the data logger's yard simulation video hints that it might have derailed at the interlocking point. While the engine and some coaches headed towards the loop line and collided with the freight train, the remaining coaches scattered all around, infringing the main line as well," K P Arya, who retired as the chief signal and telecom engineer/information technology in the Northern Railway, said.Arya, who looked into the joint note, raised the apprehension of engineering defect of tracks and interlocking-point mechanisms for the derailment.He said when interlocking is done for the trains to change track, a small gap (but beyond the acceptable limits) remains at many points between the stock rail and the middle or later part of tongue rail due to which stones, small wooden blocks, and other similar items get stuck.

Dolby ATMOS

రెండో టెస్టులో ఇంగ్లండ్ చిత్తు.. 1350 రోజుల సుదీర్ఘ నిరీక్షణకు పాకిస్థాన్ తెర

సొంత గడ్డపై టెస్టు విజయం కోసం మొహం వాచిపోయేలా ఎదురుచూసిన అభిమానులను పాకిస్థాన్ జట్టు సంతోషపెట్టింది. రెండో టెస్టులో ఇంగ్లండ్‌ను 152 పరుగుల తేడాతో చిత్తు చేసి పాక్ గెలిచింది. ఆతిథ్య జట్టు నిర్దేశించిన 297 పరుగుల లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ 144 పరుగులకే ఆలౌటైంది. నొమన్ అలీ (8/46), సాజిద్ ఖాన్ (2/93) దెబ్బకు బజ్‌బాల్ ఇంగ్లండ్ కుదేలైంది. కెప్టెన్ బెన్ స్టోక్స్ (37), బ్రైడన్ కార్సె (27), ఓలీ పోప్ (22), జో రూట్ (18), హ్యారీ బ్రూక్ (16) పెద్దగా రాణించలేదు. తొలి ఇన్నింగ్స్‌లో పాక్ 366 పరుగులు చేయగా.. ఇంగ్లండ్ 291 పరుగులు చేసింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ 221 పరుగులు చేసింది. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్ 1-1తో సమంగా నిలిచింది. బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌ను కోల్పోయిన పాక్‌కు ఇప్పుడీ సిరీస్ సమం కావడం పెద్ద ఊరటే. తొలి టెస్టులో ఘోర ఓటమిని చవిచూసిన సంగతి తెలిసిందే. రెండో టెస్టులో పుంజుకున్న తీరు అద్భుతమనే చెప్పాలి.

ఇద్దరే పడగొట్టారు..

ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో పాకిస్థాన్ స్పిన్నర్లు అదరగొట్టారు. నొమన్, సాజిద్ ప్రత్యర్థికి చెందిన 20 వికెట్లను పడగొట్టారు. మొదటి ఇన్నింగ్స్‌లో సాజిద్ ఏడు వికెట్లు తీయగా.. రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు తీశాడు. ఇక నొమన్ అలీ మొదటి ఇన్నింగ్స్‌లో 3, రెండో ఇన్నింగ్స్‌లో ఏకంగా 8 వికెట్లు పడగొట్టడం విశేషం. బజ్‌బాల్ క్రికెట్ ఆడే ఇంగ్లండ్‌కు కేవలం ఇద్దరు స్పిన్నర్లే అడ్డుకట్ట వేయడం 1987 తర్వాత ఇదే తొలిసారి. టెస్టు చరిత్రలో ఒక మ్యాచ్‌లో ఇద్దరు బౌలర్లే మొత్తం 20 వికెట్లు తీయడం ఏడోసారి. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా సాజిద్ ఖాన్ నిలిచాడు.

చివరిసారి 2021లో విజయం..

పాకిస్థాన్‌కు సొంతగడ్డపై టెస్టు విజయం దక్కి దాదాపు 1350 రోజులవుతుంది. చివరిసారిగా 2021లో దక్షిణాఫ్రికాపై గెలిచింది. ఆ తర్వాత ఒక్కసారి కూడా విజయం సాధించలేకపోయింది. ఇప్పుడు ఇంగ్లండ్‌పై విజయంతో ఆ నిరీక్షణకు తెరదించింది. స్వదేశంలో వరుసగా 11 అపజయాల పరంపరకు ముగింపు లభించింది.

మైదానంలోకి రాని రిషభ్ పంత్.. భారత్‌కు షాక్ తప్పదా?

భారత్ - న్యూజిలాండ్ జట్ల మధ్య తొలి టెస్టు మూడో రోజు ఆట ప్రారంభమైంది. అయితే, టీమ్‌ఇండియాకు ఓ విషయంలో భారీ షాక్ తప్పేలా లేదు. రెండోరోజు వికెట్ కీపింగ్ చేస్తూ గాయపడిన స్టార్ ఆటగాడు రిషభ్ పంత్ మైదానాన్ని వీడిన సంగతి తెలిసిందే. మూడోరోజు కూడా పంత్ వికెట్ కీపింగ్‌కు రాలేదు. దీంతో అతడి గాయం పరిస్థితిపై అభిమానుల్లో ఆందోళన నెలకొంది. ఏమైందనే ప్రశ్నలూ తలెత్తాయి. బీసీసీఐ కూడా స్పందించింది. తమ వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తోందని.. అతడు మళ్లీ మైదానంలోకి దిగేందుకు కృషి చేస్తోందని వెల్లడించింది. పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్‌ను కొనసాగిస్తున్నాడు.

అసలేమైందంటే?

రెండోరోజు ఆటలో జడేజా వేసిన ఇన్నింగ్స్ 37వ ఓవర్ చివరి బంతి తక్కువ ఎత్తులో వచ్చి పంత్ కుడి మోకాలికి బలంగా తగిలింది. నొప్పితో విలవిల్లాడి మైదానంలోనే కుప్పకూలాడు. ఫిజియో వచ్చి పరీక్షించి అతన్ని సిబ్బంది సాయంతో బయటకు తీసుకెళ్లారు. ఆ తర్వాత ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేశాడు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాలతో బయటపడిన పంత్ కుడి మోకాలికి శస్త్రచికిత్స జరిగింది. ఇప్పుడు అక్కడే బంతి నేరుగా తాకింది. దీంతో మైదానం వీడి వెళ్లిపోయాడు.

బ్యాటింగ్‌కు దిగకపోతే నష్టమే..

తొలి ఇన్నింగ్స్‌లో పంత్ టాప్ స్కోరర్. భారత్ చేసిన 46 పరుగుల్లో పంత్ 20 రన్స్ కొట్టాడు. ఒకవేళ రెండో ఇన్నింగ్స్‌లో టీమ్‌ఇండియా భారీ స్కోరు సాధించాలంటే రిషభ్ పంత్ కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. మిడిలార్డర్‌లో దూకుడుగా ఆడే పంత్ ఒకవేళ బ్యాటింగ్‌కు దిగకపోతే భారత్‌కు నష్టమే. అయితే, రెండో ఇన్నింగ్స్ నాటికి అతడు కాస్త కోలుకొని వస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. అదే సమయంలో 'పంత్ విషయంలో మేం రిస్క్ తీసుకోదల్చుకోలేదు' అని కెప్టెన్ రోహిత్ వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కివీస్‌తో మరో రెండు టెస్టులతోపాటు ఆసీస్ పర్యటన ఉన్న నేపథ్యంలో ఈ మ్యాచ్ కోసం మేనేజ్‌మెంట్ రిస్క్ తీసుకోకపోవచ్చనే వార్తలూ వినిపిస్తున్నాయి.

శివాత్మిక.. నల్లని చీరలో హీటెక్కించే అందం

టాలీవుడ్ సీనియర్ నటుడు రాజశేఖర్ కుమార్తె శివాత్మిక రాజశేఖర్ గ్లామర్ తో కూడా తనదైన శైలిలో గుర్తింపు తెచ్చుకుంటోంది. దొరసాని సినిమాతో హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చిన శివాత్మిక, ఆ సినిమాలో యంగ్ హీరో ఆనంద్ దేవరకొండతో జోడీ కట్టింది. మూవీ కమర్షియల్ గా ఆశించిన రేంజ్ లో సక్సెస్ సాధించకపోయినా, శివాత్మిక తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ముఖ్యంగా ఆమె ఎక్స్ప్రెషన్స్‌కు యూత్ ఫిదా అయిపోయారు. ఆ తర్వాత పంచతంత్రం సినిమాలో కాసేపు కనిపించి మెప్పించింది. రంగమార్తాండలో నెగిటివ్ షేడ్ ఉన్న కూతురు పాత్రలో నటించింది. కృష్ణ వంశీ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమాలో ఆమె నటన ప్రత్యేకంగా నిలిచింది. సినిమాకు పెద్ద సక్సెస్ రాలేదు కానీ శివాత్మిక నటనకు మాత్రం మంచి మార్కులు పడ్డాయి. ఇక ఆమధ్య వచ్చిన కోటబొమ్మాళి చిత్రంలో సీనియర్ నటుడు శ్రీకాంత్ సరసన నటిస్తూ మరింత క్రేజ్ సంపాదించుకుంది. తన లక్ష్యం స్టార్ హీరోయిన్ కావడం అని స్పష్టం చేసిన శివాత్మిక, విలక్షణమైన కథలలో మాత్రమే నటించేందుకు మొగ్గు చూపుతోంది. కేవలం లుక్స్ మీదే కాదు, నటనపైన కూడా ఎక్కువ ఫోకస్ చేస్తూ, ప్రాధాన్యమున్న పాత్రలకే ఓకే చెబుతోంది. అయితే సినిమాల కంటే ఎక్కువగా శివాత్మిక తన సోషల్ మీడియా యాక్టివిటీస్ వల్ల మంచి క్రేజ్ పొందుతోంది. లేటెస్ట్ ఫోటోషూట్స్, స్టైలిష్ పిక్స్ షేర్ చేస్తూ, నెటిజన్లను ఫిదా చేస్తోంది. ముఖ్యంగా ఆమె షేర్ చేస్తున్న శారీలో ఫోటోలు ట్రెండింగ్ లో ఉన్నాయి. నల్లని చీరలో ఇటీవల షేర్ చేసిన ఫోటోలలో అమ్మడు అద్దంలో చూస్తూ వయ్యారంగా కనిపించింది. బ్లౌజ్ డిజైన్ కూడా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఇక ఆమె అందంపై ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. మరి రాబోయే రోజుల్లో ఈ బ్యూటీకి ఎలాంటి అవకాశాలు అందుతాయో చూడాలి.

8 వసంతాలు.. అనంతిక డెడికేషన్ కి వావ్ అనాల్సిందే

సినిమాలో క్యారెక్టర్స్ లో పర్ఫెక్షన్ కోసం హీరోలు తమని తాము పూర్తిగా మార్చేసుకుంటారు. అలాగే రియలిస్టిక్ గా రావడం కోసం కొన్ని సాహసాలు చేస్తారు. యాక్షన్ సీక్వెన్స్ ల కోసం మార్షల్ ఆర్ట్స్ లాంటివి నేర్చుకుంటారు. పాత్రని ప్రేమిస్తే యాక్టర్స్ ఎంత వరకైనా వెళ్తారని చెప్పొచ్చు. ఇలా పాత్రకి తగ్గట్లుగా తమని తాము మార్చుకోవడానికి సిద్ధంగా ఉండేవారిలో సౌత్ లో చియాన్ విక్రమ్, బాలీవుడ్ లో అమీర్ ఖాన్ కనిపిస్తారు. అందుకే వీరికి ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. హీరోయిన్స్ కూడా ఈ విషయంలో ఏ మాత్రం తక్కువ కాదని కొందరు ప్రూవ్ చేస్తారు. అలాంటివారిలో తాప్సి ముందు వరుసలో ఉంటుంది. మిథాలీ రాజ్ క్యారెక్టర్ కోసం ఆమె క్రికెట్ నేర్చుకుంది. అలాగే ఓ సినిమాలో అథ్లెట్ పాత్ర కోసం రన్నింగ్ లో శిక్షణ తీసుకుంది. ఫీమేల్ సెంట్రిక్ కథలు చేసే సమయంలో క్యారెక్టర్స్ కోసం వారు ఎంత శ్రద్ధ పెట్టారనే దానిని బట్టి వారి డెడికేషన్ ఏంటనేది తెలుస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ లో ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వంలో '8 వసంతాలు' సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఫిమేల్ సెంట్రిక్ కథతో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో సుద్ధి అయోధ్య పాత్రలో అనంతిక సునీల్ కుమార్ నటిస్తోంది. రీసెంట్ గా ఆ క్యారెక్టర్ టీజర్ ని విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. మంచి ఇంటెన్షన్ తో కథ ఉండబోతోందని టీజర్ తోనే స్పష్టం అయ్యింది. ఇదిలా ఉంటే తాజాగా సుద్ధి అయోధ్య క్యారెక్టర్ కోసం అనంతిక ఎంత ఎఫర్ట్స్ పెట్టిందనేది ఒక వీడియో రిలీజ్ చేశారు. ఇందులో అనంతిక మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ తీసుకుంటుంది. సుద్ధి అయోధ్య క్యారెక్టర్ కోసం అనంతిక ఎలా సిద్ధమైందో ఈ వీడియోలో చూపించారు. మూడు నెలల పాటు ఆమె మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ తీసుకొని షూటింగ్ కి రెడీ అయినట్లు ఈ వీడియోలో తెలియజేశారు. పాత్రని ఆమె ఎంతగా ప్రేమించి చేసిందనేది ఈ వీడియో ద్వారా తెలుస్తోంది. ఇక సినిమాకి హెసమ్ అబ్దుల్ వాహెబ్ అద్భుతమైన మెలోడీ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ అందించాడు. టీజర్ తో పాటు ఇప్పుడు రిలీజ్ చేసిన వీడియోలో అతని మ్యూజిక్ కూడా క్యారెక్టర్ ఇంటెన్షన్, ఎమోషన్ ని పెర్ఫెక్ట్ గా ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా చేస్తోందనే మాట వినిపిస్తోంది.

బ్రేకప్ గురించి అలా హింట్ ఇచ్చిందా!

మలైకా అరోరా-అర్జున్ కపూర్ రిలేషన్ షిప్ కి బ్రేక్ పడిందంటూ కొంత కాలంగా నెట్టింట ప్రచారం జరుగుతోన్న సంగతి తెలిసిందే. వివాహ బంధంతో కొత్త జీవితాన్ని ప్రారంభిస్తారనుకుంటే? ఆ బంధం మధ్యలోనే వీగిపోవడం ఏంటనే? అంశంపై బాలీవుడ్ లో చర్చ సాగుతోంది. అయితే విడిపోయినట్లు ఇరువురు నుంచి ఎలాంటి కన్ఫర్మేషన్ లేదు. బాలీవుడ్ లో మీడియాలో వస్తోన్న కథనాలు ఆధారంగానే ఈ చర్చ మొదలైంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మలైకా వ్యక్తిగత జీవితానికి సంబంధించి తాను ఎలా ఉంటాను? అనే అంశాన్ని హైలైట్ చేసింది. ఇంతవరకూ నేను ఏ విషయంలో పశ్చాత్తాపం చెందలేదు. తప్పులు చేస్తూ కొత్త విషయాలు తెలుసుకున్నాను. వ్యక్తిగతంగా, వృత్తి పరంగా ఇలా ఈ స్టేజ్ లో ఉన్నాను అంటే దానికి కారణం నేను తీసుకున్న నిర్ణయాలనే అని బలంగా నమ్ముతాను అంది. దీంతో బ్రేకప్ వార్తలకు మరింత ఆజ్యం పోసినట్లు అయింది. ఇద్దరి మధ్య ఈగో తలెత్తడంతోనే మలైకా ఇలా తన వ్యక్తిగత జీవితం గురించి పంచుకుందనే చర్చ సాగుతుంది. ఎప్పుడూ జంటగా కనిపించే అర్జున్ కపూర్- మలైకా ఆరోరా? ఇప్పుడలా కనిపించడం లేదు. ఒకప్పుడు ఏదైనా ఈవెంట్ కి వెళ్తే జంటగా వెళ్లేవారు. కానీ ఇప్పుడు ఎవరికి వారు సింగిల్ గా హాజరవుతున్నారు. దీంతో బ్రేకప్ పుకార్లు మొదలయ్యాయి. తాజాగా మలైకా వ్యాఖ్యలతో అది నిజమేనా? అన్న సందేహం బలపడుతుంది. అలాగే వృత్తిపరంగానూ మలైకా మనసులో మాట బయట పెట్టింది. ఇంతవరకూ అతిథి పాత్రలు.. ఐటం పాటల్లోనే కనిపించా. కానీ ప్రధాన పాత్రలో ఓ సినిమా చేయాలని ఉందని ఓపెన్ అయింది. ఇంతవరకూ ఈ విషయం ఎక్కడా చెప్పలేదు. వాస్తవానికి మలైకాకి కొంత కాలంగా సినిమా అవకాశాలు రాలేదు. వయసు ముదరడంతో పాటు కొత్త భామల నుంచి పోటీ ఉండటంతో మలైకాకి ఛాన్సులు రాలేదనే ప్రచారం ఉంది.

మరో దర్శకుడికి అఖిల్ గ్రీన్ సిగ్నల్.. ముందు ఏది?

అక్కినేని యువ హీరో అఖిల్ చివరిగా 'ఏజెంట్' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. దీని తర్వాత మరల ఇప్పటి వరకు కొత్త సినిమాని ప్రకటించలేదు. అఖిల్ మూవీ కోసం ఫ్యాన్స్ చాలా కాలంగా వెయిట్ చేస్తున్నారు. కచ్చితంగా ఈ సారి సూపర్ హిట్ కొట్టాలనే కసితో అఖిల్ ఉన్నారు. అందుకే నెక్స్ట్ ప్రాజెక్ట్ విషయంలో చాలా టైం తీసుకుంటున్నాడు. యూవీ క్రియేషన్స్ లో అనిల్ కుమార్ అనే కొత్త దర్శకుడితో అఖిల్ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని చాలా కాలంగా టాక్ వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఏకంగా 100 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా తెరకెక్కనున్నట్టు ప్రచారం జరిగింది. దానికోసం అఖిల్ తన లుక్ కంప్లీట్ గా చేంజ్ చేశాడు. ఫుల్ గా గెడ్డం, లాంగ్ హెయిర్ తో చాలా కాలంగా కనిపిస్తున్నాడు. అయితే ఎందుకనో ఆ ప్రాజెక్ట్ ని ఇప్పటి వరకు అఫీషియల్ గా ఎనౌన్స్ చేయలేదు. స్క్రిప్ట్ వర్క్ కూడా కంప్లీట్ అయిపోయిందని టాక్ వినిపిస్తోంది. యూవీ క్రియేషన్స్ ఈ సినిమా విషయంలో ఎలాంటి క్లారిటీ ఇవ్వడం లేదు. ఇదిలా ఉంటే అఖిల్ తన హోమ్ ప్రొడక్షన్ అన్నపూర్ణ స్టూడియోస్ లో ఒక సినిమా చేయడానికి రెడీ అవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. 'వినరో భాగ్యము విష్ణు కథ' సినిమాతో దర్శకుడిగా పరిచయం అయిన మురళీ కిషోర్ తో ఈ మూవీ ఉంటుందనే టాక్ నడుస్తోంది. నాగార్జున, సుప్రియ ఈ సినిమాని భారీ బడ్జెట్ తో నిర్మించడానికి ప్లాన్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ స్క్రిప్ట్ వర్క్ కూడా కంప్లీట్ అయ్యిందని అంటున్నారు. తిరుపతి బ్యాక్ డ్రాప్ లో పీరియాడికల్ జోనర్ లో యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో ఈ మూవీ ఉంటుందంట. అయితే ఈ సినిమాపైనే కూడా ఇంకా ఎలాంటి అఫీషియల్ ఎనౌన్స్ మెంట్ రాలేదు. ఈ రెండింటిలో అఖిల్ ఏది ఫస్ట్ స్టార్ట్ చేస్తాడనే ప్రశ్న ఇప్పుడు వినిపిస్తోంది. మరో వైపు అఖిల్ డిజిటల్ ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, ఓ వెబ్ సిరీస్ కి ఒకే చెప్పాడనే ప్రచారం కూడా తెరపైకి వచ్చింది. అయితే ఈ మూడు ప్రాజెక్ట్స్ లలో ఏది ముందు ఉంటుంది, నిజంగా ఉన్నాయా లేదా అనే విషయాలపై ఎలాంటి స్పష్టత రావాల్సి ఉంది. అయితే అక్కినేని ఫ్యాన్స్ మాత్రం అఖిల్ నుంచి ఈ సారి సాలిడ్ హిట్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. నాగ చైతన్య తండేల్ మూవీతో పాన్ ఇండియా లెవల్ లో హిట్ కొట్టాలని గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు. అలాగే నాగార్జున కూడా కుభేరతో పాటు కూలీ సినిమాలలో నటిస్తున్నాడు. ఈ రెండు పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ గానే తెరకెక్కుతున్నాయి. మరి అఖిల్ ప్లాన్ ఏంటనేది ఆసక్తికరంగా మారింది.

రివాల్వర్ రీటాగా కీర్తి సురేష్.. గూండాల పని ఖతం!

స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్.. వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. ఓవైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే.. మరోవైపు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో సినీ ప్రియులను అలరిస్తున్నారు. వైవిధ్యమైన కాన్సెప్టులు ఎంచుకుని సత్తా చాటుతున్నారు. ఇప్పటికే గుడ్ లక్ సఖి.. మిస్ ఇండియా వంటి లేడీ ఓరియెంటెడ్ మూవీస్ లో నటించారు. రీసెంట్ గా రఘు తాత సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఇప్పుడు చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. అందులో రివాల్వర్ రీటా మూవీ ఒకటి. కన్నడ దర్శకుడు చంద్రు తెరకెక్కిస్తుండగా.. ప్యాషన్ స్టూడియోస్, ది రూట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. చాలా నెలల క్రితం ఫస్ట్ లుక్ ను మేకర్స్ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. 90స్ లుక్ లో రెండు చేతిలో రివాల్వర్స్ పట్టుకుని కీర్తి కనిపించి ఆకట్టుకున్నారు. కౌ బాయ్ తరహాలో డిజైన్ చేసిన పోస్టర్.. సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. అయితే కీర్తి బర్త్ డే సందర్భంగా.. రివాల్వర్ రీటా మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్.. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ మారింది. సినీ ప్రియులతో పాటు కీర్తి ఫ్యాన్స్ ను మెప్పిస్తుంది. రివాల్వర్ తో ఆమె ఆటాడుకుంటూ.. గూండాలకు వణుకు పుట్టిస్తూ కీర్తి సురేష్ కనిపించడంతో సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయని నెటిజన్లు చెబుతున్నారు. రివాల్వర్ రీటా మూవీతో మంచి హిట్ అందుకునేలా కనిపిస్తుందని అంటున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com